వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 207 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | డిసెంబర్ 2024 | వెల : రూ 10/-


## రాహుల్ వెన్నంటి

# నడుస్తున్నాం



- ఇది గాంధీ పరివార్, గాడ్సే పరివార్ ల మధ్య సాగుతున్న యుద్ధం
- నరేంద్ర మోదీ, అమిత్ షా రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర
- కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షిస్తుందీ
- బీజేపీకి అంబేద్కర్ పేరు అన్నా.. రాజ్యాంగం, రిజర్వేషన్లు అన్నా నవ్వులాట
- ఇండోర్ ర్యాలీలో సిఎం రేవంత్ రెడ్డి

రాజ్యాంగ పరిరక్షణకు తామంతా పోరాడుతున్నాం

**ఇండోర్,**
రాజ్యాంగ పరిరక్షణకు తామంతా రాహుల్ గాంధీ వెన్నంటి పోరాడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది ఎన్నికల ర్యాలీ కాదని, ఒక యుద్ధమని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ పోరాటం చేస్తున్నామని చెప్పారు. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. -మిగతా 3 లో







## ప్రపంచాభివృద్ధిలో భారతదేశ

# యువత కీలక భూమిక

- వీరి భాగస్వామ్యం లేకుండా అభివృద్ధిని ఊహించలేం
- ఎన్‌సిసి ర్యాలీలో ప్రధాని మోడీ ఉద్ఘాటన

**న్యూఢిల్లీ,**
ప్రపంచాభివృద్ధిలో భారతదేశ యువత కీలక భూమిక వహిస్తోందని, వీరి భాగస్వామ్యం లేకుండా ప్రపంచాభివృద్ధిని ఊహించలేమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దశాబ్దాలుగా దేశ యువత ఎదుర్కొంటున్న సమస్యలను -మిగతా 3 లో





## అమెరికాలో అక్రమ

# వలసదారుల వేట

- గురుద్వారాల్లోనూ భారీగా తనిఖీలు
- ట్రంప్ నిర్ణయంపై సిక్కుల ఆందోళన


**వాషింగ్టన్,**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. అమెరికాలో అక్రమంగా ఉన్న వారిని బలవంతంగా అమెరికా నుంచి బహిష్కరిస్తున్నారు. తాజాగా ట్రంప్ ఆదేశాలతో అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం అధికారులు న్యూయార్క్, న్యూజెర్సీలోని గురుద్వారాలలో -మిగతా 3 లో

## కేంద్ర పథకాల పేర్లు

# మార్చితే ఊరుకోం

మీ పథకాలకు మీరు ఏమైనా పేర్లు పెట్టుకోండి..

- కేంద్రం ఇచ్చే పథకాలకు ప్రధాని మోదీ ఫొటో ఎందుకు పెట్టరు
- ప్రజలను మాయచేస్తున్న రేవంత్‌రెడ్డి
- మీడియాతో మాట్లాడుతూ బండిసంజయ్



**హైదరాబాద్,**
మీ పథకాలకు ఏమైనా పేర్లు పెట్టుకోండి.. కానీ కేంద్ర పథకాలకు పేర్లు మార్చితే ఊరుకోమని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర సంక్షేమ పథకాల పేర్లను మార్చితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం -మిగతా 3 లో



## కాంగ్రెస్ పార్టీపేదల పక్షాన

# నిలుస్తుంది

- మోదీ సర్కార్‌కు వ్యాపారులే ముఖ్యం
- జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీలో రాహుల్

**ఇండోర్,**
కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలుస్తుందని, వారికి అండగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. తాము అధికారంలో ఉన్న తెలంగాణలో కులగణన సర్వేను విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు. -మిగతా 3 లో





## ప్రయాగ్ రాజ్‌లో అమిత్‌షా

- స్వాగతం పలికిన సీఎం యోగి తదితరులు
- కుంభమేళాలలో స్నానమాచరించిన అమిత్ షా

**ప్రయాగ్‌రాజ్**
ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా కు భారీగా భక్తులు క్యూ కడుతున్నారు. సాధారణ ప్రజలతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు కూడా త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఈ కుంభమేళాలో పాల్గొన్నారు. గంగ, యమున, సరస్వతి నదీ సంగమం వద్ద పుణ్యస్నానం -మిగతా 3 లో

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రికార్డు

- ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభం
- 6,15,677 మంది అర్హులకు లబ్ధి
- రైతు భరోసా, ఆత్మీయ భరోసాకు రూ. 579 కోట్లు విడుదల

**హైదరాబాద్,**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మరో రికార్డు నెలకొల్పింది. ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలను విజయవంతంగా ప్రారంభించటంతో పాటు.. అక్కడికక్కడే 6,15,677 మంది అర్హులకు లబ్ధి కల్పించింది. -మిగతా 3 లో

# సుప్రీంకోర్టులో జగన్‌కు ఊరట



- బెయిల్ రద్దు పటిషన్ తిరస్కరించిన ధర్మాసనం
- కేసును బదిలీ చేయాల్సిన అవసర లేదని వ్యాఖ్య
- సుప్రీం తీర్పుతో రఘురామ పిటిషన్ ఉపసంహరణ

**న్యూఢిల్లీ,**
సుప్రీం కోర్టులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి భారీ ఊరట లభించింది.. వైఎస్ జగన్ బెయిల్‌ను రద్దు చేయాలంటూ.. -మిగతా 3 లో

## తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

- హామీల అమలుకు జెఏసి సమ్మె నోటీసు

**హైదరాబాద్,**
తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నేతలు ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, 2 పీఆర్‌సీల అమలు, సీసీఎస్, -మిగతా 3 లో



# ఢిల్లీలో వేడెక్కిన రాజకీయాలు

### రెండు మేనిఫెస్టోను విడుదల చేసిన ఆమ్‌ఆద్మీ పార్టీ




**ముంబై, ప్రజా స్వేచ్ఛ**
ఢిల్లీలో రాజకీయాలు వేడెక్కాయి. అసెంబ్లీ ఎన్నికలకు మరో తొమ్మిది రోజులే సమయం ఉండటంతో అధికార, విపక్ష పార్టీల నేతలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇక అధికార ఆమ్ ఆద్మీ పార్టీ రెండో మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇప్పటికే మధ్యతరగతి ప్రజల కోసం ఆప్ మేనిఫెస్టో విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా 15 గ్యారెంటీలతో ఆ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సోమవారం కొత్త మేనిఫెస్టో రిలీజ్ చేశారు. వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో సంక్షేమ పథకాలు, ఉపాధి కల్పన, ప్రజాసేవల్లో మెరుగుదల వంటి 15 కీలక వాగ్దానాలు చేశారు. ఇప్పటికే అమల్లో ఉన్న పథకాలను కొనసాగిస్తామని వెల్లడించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే విద్యార్థులకు ఉచిత బస్? సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. మెట్రో ఛార్జీల్లో 50శాతం రాయితీ ఇస్తామని హామీ ఇచ్చారు. 15 పోల్ గ్యారెంటీలు ఇవే.. ఉపాధి హామీ.. ప్రతి మహిళకు రూ.2,100.. నేరుగా బ్యాంకు ఖాతాకే నగదు జమ. సంజీవని యోజన పథకం కింద 60 ఏళ్లు పైబడిన వారికి ఉచిత చికిత్స (ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య చికిత్స), 24 గంటల నీటి సరఫరా, యూరప్ తరహాలో రోడ్లు, యమునా నదిని శుభ్రం చేస్తాం, డాక్టర్ అంబేద్కర్ స్కాలర్‌షిప్ పథకం, విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం, ఢిల్లీ మెట్రోలో 50 శాతం రాయితీ అర్చకులు, గ్రంథులకు ఒక్కొక్కరికి రూ.18వేలు, కౌలుదారులకు ఉచిత విద్యుత్, నీరు మురుగునీటి వ్యవస్థలను మెరుగుపరచటం,
రేషన్ కార్డుల మంజూరు, ఆటో, టాక్సీ, ఇ-రిక్షా డ్రైవర్లకు జీవిత బీమా, వారి కుమార్తె వివాహానికి రూ. 1 లక్ష సాయం, పిల్లలకు ఉచిత కోచింగ్, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్‌కు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో మధ్యతరగతి ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి అరవింద్ కేజ్రీవాల్ ఏడు డిమాండ్లు లేవనెత్తారు. 'విద్యా బడ్జెట్‌ను రెండు నుంచి పది శాతానికి పెంచాలి, ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించాలి. మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండేలా ఉన్నత విద్యకు సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి. ఆరోగ్య బడ్జెట్‌ను పది శాతానికి పెంచాలి, ఆరోగ్య బీమాపై పన్ను తొలగించాలి. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ. 7 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచాలి. నిత్యావసర వస్తువులపై జీఎస్టీని తొలగించాలి. సీనియర్ సిటిజన్లకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టాలి. రైళ్లలో ప్రయాణించే సీనియర్ సిటిజన్లకు 50 శాతం రాయితీ ఇవ్వాలి' అని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ బడ్జెట్‌ను మధ్యతరగతి ప్రజలకు అంకితం చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# చైతన్య విద్యాసంస్థలకు భారీ షాక్




**హైదరాబాద్,ప్రజా స్వేచ్ఛ**
మాదాపూర్‌లోని శ్రీచైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను ఆహార భద్రతా విభాగం అధికారులు రద్దు చేశారు. గత శుక్రవారం శ్రీచైతన్య కిచెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేల మందికి భోజనం తయారు చేస్తున్న వంటగదిలో పాడైపోయిన ఆహార పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. సుమారు 125 కిలోల గడువు తీరిన ఆహార పదార్థాలను అధికారులు సీజ్ చేశారు. బియ్యం, కూరగాయలు, పప్పుదినుసులను అపరిశుభ్ర వాతావరణంలో స్టోర్ చేస్తున్నట్టు గుర్తించారు. కిచెన్, స్టోర్ రూమ్‌లో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతున్నట్టు తేల్చారు. ఈ వంటగది నుంచే గ్రేటర్ హైదరాబాద్‌లోని చైతన్య కాలేజీల హాస్టళ్లకు ఆహారం సరఫరా చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఇక్కడ వండే భోజనాన్నే హాస్టళ్లలోని వేల మంది విద్యార్థులకు రోజూ అందజేస్తున్నట్లు నిర్ధారించారు. కిచెన్ మొత్తం అపరిశుభ్రంగా ఉండడంపై ఆహార భద్రతా విభాగం అధికారులు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కిచెన్‌ను సీజ్ చేయాలని, ఫుడ్ లైసెన్స్ రద్దు చేయాలని ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. ఈ మేరకు మాదాపూర్(ఖానామెట్)లోని చైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్ రద్దు చేస్తూ ఉన్నతాధికారులు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. వంటగదిలో ఆహార తయారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఉత్తర్వులు ఉల్లంఘించి ఆహారం తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


# మధ్యాహ్న భోజన పథకంలో పలు కీలక మార్పులు

-విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
-సిఎస్‌కు నివేదిక ఇచ్చిన విద్యా కమిషన్



**హైదరాబాద్,ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తోన్న మధ్యాహ్న భోజన పథకంలో పలు కీలక మార్పులు చేయాల్సి ఉందని విద్యా కమిషన్ అభిప్రాయపడింది. నాణ్యమైన భోజనం పెట్టాలని కోరింది. ఇటీవల పలు ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో వెలుగు చూసిన ఫుడ్ పాయిజన్ ఘటనలను దృష్టిలో ఉంచుకుని.. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలలను విద్యా కమిషన్ సందర్శించింది. ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, ఆహార నాణ్యత, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పన.. తదితర అంశాలను కమిషన్ పరిశీలించి ఓ నివేదికను రూపొందించింది. సీఎస్ శాంతికుమారికి కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, సభ్యులు నివేదిక అందించారు. నివేదికలో ప్రధానంగా మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి మెనూలో చేయాల్సిన మార్పులపై నివేదికలో పలు సూచనలు చేసింది. 'వారం వారం బిల్లులను చెల్లించాలి. ఇంటర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలి. రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ అందించాలి. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులకు అవసరమైన కాస్మొటిక్స్, ఇతరత్రా సామగ్రిని తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలి. ఇలా సెంట్రల్ ప్రొక్యూర్మెంట్ విధానం వల్ల విద్యార్థులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించవచ్చు' అని నివేదికలో కమిషన్ పేర్కొంది.

# ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి..




**న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ**
బీజేపీ పాలిత రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌర స్మృతి అమల్లోకి వచ్చింది. దీంతో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత యూసీసీ ని అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ అవతరించింది. ఈ సందర్భంగా ప్రతి ఏటా జనవరి 27ని ఉత్తరాఖండ్‌లో యూసీసీ డేగా జరుపుకోనున్నట్లు సీఎం ప్రకటించారు. గతేడాది ఫిబ్రవరి 7న యూసీసీ బిల్లుకు ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదం పొందింది. 2024, మార్చి 11 ఆ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఓకే చెప్పిన విషయం తెలిసిందే. ఆ తర్వాత మార్చి 12న నోటిఫికేషన్ జారీ చేశారు. ఉమ్మడి పౌర స్మృతి 2024 చట్టాన్ని ఈ ఏడాది జనవరిలో పూర్తిగా అమలు చేయనున్నట్లు అందులో పేర్కొన్నారు. దీని అమలు కోసం ప్రత్యేక పోర్టల్, మొబైల్ యాప్ ఏర్పాటు చేశారు. మహిళలు, పిల్లల సాధికారతే లక్ష్యంగా యూసీసీ అమలు ఉంటుందని సీఎం ధామి గతంలో తెలిపారు. కాగా, పోర్చుగీస్ పాలనలో ఉన్నప్పటి నుంచి గోవాలో ఉమ్మడి పౌరస్మృతి అమల్లో ఉంది.

# రైతు ఖాతాల్లోకి రైతు భరోసా జమ

రాష్ట్ర వ్యాప్తంగా 4,41,911 మంది ఖాతాల్లోకి నగదు
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



**హైదరాబాద్, నేటి భారత్**
రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా జమ చేసే పక్రియ కొనసాగుతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తొలి విడతలో మండలానికి ఒక గ్రామంలో రైతు భరోసా సొమ్ము విడుదల చేస్తున్నట్లు చెప్పారు. సొమవారం రాష్ట్ర వ్యాప్తంగా 4,41,911 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేసినట్లు చెప్పారు. 577 మండలాల్లోని 9,48,333 ఎకరాలకు గాను రూ.530 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రైతు భరోసా ఇస్తామని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.
రాష్ట్ర వ్యాప్తంగా మొదటి రోజు 15,414 కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు మంత్రి తుమ్మల చెప్పారు. 'కొత్త కార్డుల్లో 51,912 మందికి ఫిబ్రవరి నుంచి రేషన్ పంపిణీ చేస్తాం. తొలి రోజు మండలానికి ఒక గ్రామం చొప్పున కొత్త రేషన్ కార్డులు జారీ చేశాం. పాత రేషన్ కార్డుల్లో అదనంగా 1.03 లక్షల మంది పేర్లు చేర్చారు. 501 గ్రామాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభమైంది. మొదటి రోజు 20,336 మంది భూమిలేని కూలీలకు నిధులు విడుదలయ్యాయి' అని తెలిపారు. ఈ ఏడాది రైతుభరోసా కింద ప్రతి ఎకరాకు రూ.12 వేలు ఇవ్వనున్నట్లు మంత్రి తుమ్మలచెప్పారు. భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రెండు విడతలుగా రూ.12 వేలు ఇస్తామని పేర్కొన్నారు. రైతులకు యాసంగికి పెట్టుబడి సాయం, కూలీలకు రూ.6 వేలు ఖాతాల్లో పడతాయని వివరించారు. సోమవారం నుంచి బ్యాంకుల్లో నగదు తీసుకోవచ్చన్నారు. రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉన్నా రూ.2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేశామన్నారు. అందుకు రూ.21 వేల కోట్లు చెల్లించామని ప్రకటించారు. పథకాల అమలు నిరంతర పక్రియ అని అన్నారు. అర్హులైన అందరికీ పథకాలు వస్తాయని స్పష్టం చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఏడాదికి 3,500 ఇళ్లు మంజూరవుతాయని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామన్నారు.

# సూర్యాపేటలో మరో పరువు హత్య

**సూర్యాపేట,ప్రజా స్వేచ్ఛ**



సూర్యాపేటలోని మామిల్లగడ్డకు చెందిన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి హత్యకు హత్యకు గురయ్యాడు. పిల్లలమర్రి సమీపంలోని మూసీ కాలవ కట్టపై మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పిల్లల మర్రికి చెందిన నవీన్, కృష్ణ స్నేహితులు. తరచూ పిల్లలమర్రిలోని నవీన్ ఇంటికి వస్తూ పోతున్న కృష్ణ నవీన్ సోదరి భార్గవిని ప్రేమించాడు. వీరి ప్రేమను భార్గవి తల్లిదండ్రులు అంగీకరించలేదు. దీంతో ఆరు నెలల క్రితం భార్గవిని కృష్ణ కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నాడు. భార్గవి, కృష్ణ ఇద్దరూ సూర్యాపేటలో కాపురం పెట్టాడు. ప్రేమ పెళ్లిని నిరాకరించిన భార్గవి తల్లిదండ్రులు వారిని విడదీసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. కులాంతర వివాహం చేసుకున్న బంటిపై భార్గవి సోదరుడు నవీన్ కక్ష పెంచుకున్నాడు. ఆదివారం సాయంత్రం 5 గంటల సమయంలో మహేష్ అనే మిత్రుడి నుంచి ఫోన్ కాల్ అందుకున్న కృష్ణ భార్యకు ఫోన్ ఇచ్చి బయటకు వెళ్లాడు. రాత్రి లేట్ అయినా కృష్ణ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. సూర్యాపేట జనగాం క్రాస్ రోడ్ నుండి పిల్లల మర్రికి వెళ్లే మూసి కెనాల్ కట్టపై కృష్ణ మృతదేహం పడి ఉంది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో కృష్ణ బంధువులు పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. దుండగులు మృతుడి మెడకు ఉరి వేసి చంపినట్లు గుర్తులు కన్పిస్తున్నాయి. మృతుడి ఒంటిపై కమిలిన గాయాలున్నాయి. నిందితులను గుర్తించేందుకు పోలీసులు గాలిస్తున్నారు. భార్గవి సోదరుడు కోట్ల నవీన్ హత్యకు పాల్పడ్డట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడు కృష్ణ పలు కేసుల్లో నిందితుడుగా ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. అయితే ఈ హత్యకు ప్రేమ వివాహమే కారణమా, లేక పాత కక్షలే కారణమా అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సుప్రీంలో ఉదయనిధికి ఊరట

సనాతన ధర్మంపై కేసు తోసిపుచ్చిన ధర్మాసనం



**న్యూఢిల్లీ,ప్రజా స్వేచ్ఛ**
సనాతన ధర్మంపై విమర్శలకు సంబఢించిన కేసులో తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. సనాతన ధర్మంపై వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన మూడు రిట్ పిటిషన్లను విచారించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద ఇవి ఎలా పరిగణనలోకి తీసుకుంటారని ప్రశ్నించిన జస్టిస్ బేలా ఎం.త్రివేదీ, జస్టిస్ ప్రసన్న బి.వరాలేలతో కూడిన ధర్మాసనం.. ఈ పిటిషన్లను తోసిపుచ్చింది. సెప్టెంబరు 2023లో తమిళనాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ.. 'సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి' అంటూ వ్యాఖ్యానించారు. ఇది సామాజిక న్యాయానికి వ్యతిరేకమన్నారు. అనంతరం తన వ్యాఖ్యలు ఎవరి మనోభావాలు దెబ్బతీసే ఉద్దేశంతో చేసినవి కావని పేర్కొన్నప్పటికీ.. హిందూ సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ క్రమంలోనే ఉదయనిధిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ సుప్రీం కోర్టులోనూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

# రాహుల్ వెన్నంటి నడుస్తున్నాం

(మొదటి తరువాయి)

ఇండోర్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఈ పరిణామాన్ని గ్రహించే పోరాడుతున్నారని చెప్పారు. గజనీ మహమ్మద్ హిందుస్థాన్‌ను దోచుకునేందుకు యత్నించినట్టు మోదీ రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ పేరుతో కొనసాగుతున్న బ్రిటీష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు రాహుల్ పోరాడుతున్నారని చెప్పారు. ఇది గాంధీ పరివార్, గాడ్సే పరివార్ ల మధ్య సాగుతున్న యుద్ధమని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షిస్తుందని, రిజర్వేషన్లు కాపాడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మధ్య ప్రదేశ్ లోని ఇండోర్ లో జరిగిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీకి హాజరైన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ, అమిత్ షా రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల సమయంలో బీజేపీ 400 సీట్లు అడిగిందని, అబ్ కీ బార్ చార్ సౌ పార్ అనే నినాదంతోనే ప్రజల్లోకి వెళ్లిందని అన్నారు. ప్రజలు వాళ్ల కుట్రలను గ్రహించే 240 సీట్లకు పరిమితం చేశారని సీఎం రేవంత్ చెప్పారు. రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణ బీజేపీ విధానమని పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డ నాటి నుంచి బీజేపీ నేతలు ఆందోళనలో ఉన్నారని అన్నారు. 2025 వాళ్లకు కీలకంగా మారిందని అన్నారు. బీజేపీ కుట్రలను తిప్పికొట్టేందుకే తాము జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీ నిర్వహిస్తున్నామని సీఎం చెప్పారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలోనూ రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణే ధ్యేయమని చెప్పారని, దానికి కట్టుబడే కాంగ్రెస్ పార్టీ పోరాటాలు సాగిస్తోందని అన్నారు. బీజేపీకి అంబేద్కర్ పేరు అన్నా.. రాజ్యాంగం, రిజర్వేషన్లు అన్నా నవ్వులాటగా మారాయని అన్నారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి తదితరులు ఉన్నారు.

# కేంద్ర పథకాల పేర్లు మార్చితే ఊరుకోం

(మొదటి తరువాయి)

లేకుండా కేంద్రమే నేరుగా ప్రజలకే అందిస్తుందన్నారు. పరిస్థితి అంత వరకు తీసుకురావొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో పేదలకు ఎట్టి పరిస్థితిల్లోనూ తాము అన్యాయం చేయబోమని స్పష్టం చేశారు. ప్రజలందరికీ ఉచితంగా బియ్యం కేంద్రమే ఇస్తోంది కదా... గరీబ్ కళ్యాణ్ యోజన అని పేరు పెడితే తప్పేంది? ప్రధాని ఫోటో ఎందుకు పెట్టరు అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఖర్చయ్యే సంక్షేమ పథకాలకు ఎవరి పేరు పెట్టుకున్నా తమకు అభ్యంతరం లేదని.. కాంగ్రెస్‌కు నచ్చితే ఒసామా బిన్ లాడెన్, దావూద్ ఇబ్రహీం పేర్లు పెట్టుకున్నా అభ్యంతరం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అభివృద్ధి విషయంలో కేంద్రం పూర్తిగా సహకరిస్తోందన్నారు. గత 10 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లకుపైగా కేంద్రం ఖర్చు చేసిందని తెలిపారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే అని స్పష్టం చేశారు. రైతు భరోసా, కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక, వీధి దీపాలు, రోడ్ల పైసలన్నీ కేంద్ర ప్రభుత్వానివే అని చెప్పుకొచ్చారు. ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేనేలేదన్నారు. "మండలానికి ఒక గ్రామంలోనే నాలుగు పథకాలకు ఎంపిక చేసి లబ్ది చేయడమేంది? మిగిలిన గ్రామాల ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లేయలేదా? రాష్ట్ర ప్రజలకు ఇంత దుర్మార్గంగా చీటింగ్ చేస్తారా? రాష్ట్ర ప్రజలందరికీ లబ్ది చేకూరుస్తామని చెప్పి మండలానికి ఒక గ్రామానికి లబ్ది చేకూర్చడం నీచం. కాంగ్రెస్ నేతల జేబుల నుంచి రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఖర్చు చేస్తున్నారా? లేక పాకిస్తాన్..బంగ్లాదేశ్ నుంచి తెచ్చి ఖర్చు చేస్తున్నారా? ప్రజలు కట్టిన పన్నులతోనే కేంద్రమైనా, రాష్ట్రమైనా ఖర్చు చేస్తోంది కదా? గతంలో పీఎం ఆవాస్ యోజన పేరుతో 2 లక్షల 40 వేల ఇండ్లను కేంద్రం మంజూరు చేస్తే... కేసీఆర్ ఒక్క ఇల్లు కట్టకుండా ప్రజలను రోడ్డున పడేసింది నిజం కాదా? డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసింది నిజం కాదా?" అంటూ ప్రశ్నలు కురిపించారు. పద్మ అవార్డుల జాబితాను పంపేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి పంపాలని హితవుపలికారు. గద్దర్‌కు ఎట్లా పద్మ అవార్డులిస్తామని ప్రశ్నించారు. ఎంత మంది బీజేపీ కార్యకర్తలను మట్టు పెట్టారో తెలియదా అని అన్నారు. వందల మంది బీజేపీ కార్యకర్తలు నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేస్తే... నక్సలైట్లతో కలిసి హత్య చేయించిన వ్యక్తి గద్దర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సెంటిమెంట్‌తో ఎవరు లాభపడ్డారో... ఎవరు బలైపోయారో ప్రజలందరికీ అర్థమైందని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలుస్తుంది

(మొదటి తరువాయి)

రిజర్వేషన్లలో ఓబీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు, ఓబీసీలకు న్యాయం జరిగేలా పోరాడుతామని అన్నారు. సోమవారం ఇండోర్ లో నిర్వహించిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీలో ఆయన మాట్లాడుతూ.. మోదీ సర్కారుకు వ్యాపారులే ముఖ్యమని విమర్శించారు. బీజేపీ రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అవలంబి స్తోందని అన్నారు. స్వాతంత్రోద్యమాన్ని అవమానపర్చేలా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. అమిత్ షా సాక్షాత్తూ పార్లమెంటులోనే అంబేద్కర్ ను అవమాన పర్చారని అన్నారు. దేశంలో 90శాతం మందికి చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కడం లేదని, జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని రాహుల్ గాంధీ చెప్పారు. రిజర్వేషన్లలో ముఖ్యంగా ఓబీసీలకు అన్యాయం జరుగుతోందని అన్నారు. మోదీ ప్రభుత్వం దేశంలోని విద్యా వ్యవస్థలను భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. జీఎస్టీ పేరుతో ప్రజలను లూటీ చేస్తోందని అన్నారు. కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తాము పోరాడుతున్నామని రాహుల్ గాంధీ చెప్పారు. ఈ సందర్భంగా భాజపా , ఆర్ఎస్ఎస్‌లపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో స్వాతంత్ర్యం పూర్వం నాటి పరిస్థితులను కోరుకుంటున్నాయని ఆరోపించారు. ప్రజలను మరోసారి బానిసలుగా మారుస్తున్నారని ఆరోపణలు చేశారు. 'ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ రాజ్యాంగంపై దాడికి పాల్పడుతున్నారు. భాజపా, ఆర్ఎస్ఎస్ నుంచి కాంగ్రెస్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తోంది. దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం నాటి పరిస్థితులను భాజపా, ఆర్ఎస్ఎస్ మళ్లీ కోరుకుంటున్నాయి. దళితులు, వెనుకబడిన వర్గాలు, ఆదివాసీలు, పేదలను మరోసారి బానిసలుగా మారుస్తున్నాయి. రాజ్యాంగం మారిన రోజు ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు ఉండవు' అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రాహుల్ దేశ విద్యా వ్యవస్థ గురించి ప్రస్తావించారు. 'ప్రైవేటు వ్యవస్థలో విద్య, వైద్య రంగాల యాజమాన్యం ఎవరి చేతిలో ఉంది..? మన భారత విద్యా రంగం స్టాంపులు, సర్టిఫికేట్ల వ్యవస్థగా మారింది. సర్టిఫికేట్లు వస్తే.. ఉద్యోగాలు వస్తాయని కోట్లాది మంది ప్రజలు భావిస్తున్నారు. ఇదంతా పచ్చి అబద్ధం. అలా చేస్తే మీ పిల్లలు దేశంలో ఎలాంటి ఉపాధి పొందలేరు. ఈ బిలియనీర్లు దేశ ఉపాధి వ్యవస్థను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, ఆర్ఎస్ఎస్ నేతలపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విరుచుకుపడ్డారు. 'ప్రస్తుతం హస్తం పార్టీని తప్పుపడుతున్న ఆర్ఎస్ఎస్ నేతలు స్వాతంత్ర్యం కోసం ఎటువంటి పోరాటం కూడా చేయలేదు. పేదరికం, నిరుద్యోగం నుంచి ప్రజలు విముక్తి పొందాలంటే రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రికార్డు

(మొదటి తరువాయి)

అదే రోజున రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఆర్థికశాఖ రూ. 579 కోట్లు విడుదల చేసింది. లక్షలాది మంది రైతులు, వ్యవసాయ కూలీల కుటుంబాల్లో ఈ నిధులు జమ కావటంతో రాష్ట్రమంతటా ఆనందం వెల్లివిరిసింది. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగానే ప్రజా పాలనలో నాలుగు సంక్షేమ పథకాలు విజయవంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజునే లక్షలాది మంది ఈ సంక్షేమ పథకాలను అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంపిక చేసిన 563 గ్రామాల్లో ఈ పథకాలను ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది. ÷ూసతి అఠజీతిబిజీనాజీ: విద్యార్థులకు నాసిరకం భోజనం.. తీరు మార్చుకోని సెంట్రల్ కిచెన్ సిబ్బంద్ది ఆయా గ్రామాల్లో ఉన్న రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్థిక సాయాన్ని అప్పటికప్పుడే వారి ఖాతాల్లో జమ చేసింది. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేసింది. గూడు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందించింది. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాలకు కొత్త కార్డులు జారీ చేసింది. పాత కార్డుల్లో అదనంగా సభ్యులను నమోదు ప్రక్రియను పూర్తి చేసింది. మొదటి రోజునే రాష్ట్ర ప్రభుత్వం రూ.569 కోట్ల రైతు భరోసా విడుదల చేసింది. మొత్తం 32 జిల్లాల్లో 563 గ్రామాలలో 4,41,911 మంది రైతులకు ఎకరానికి రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది. ఒక్క రోజులోనే మొత్తం రూ.569 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసింది. మొదటి రోజునే 9,48,333 ఎకరాల విస్తీర్ణంలోని భూమికి రైతు భరోసాను చెల్లించింది. 26వ తేదీన బ్యాంకులకు సెలవు దినం కావటంతో.. 27వ తేదీ ఉదయం నుంచి ఈ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమయ్యాయి. తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. మొదటి విడతగా రూ.6 వేలు చెల్లించింది. తొలి రోజున దాదాపు 18180 వేల వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఈ నగదు సాయాన్ని వారి ఖాతాల్లో జమ చేసింది. ఈ పథకానికి తొలి రోజునే ఆర్థిక శాఖ రూ.10.91 కోట్లు విడుదల చేసింది. గత పదేండ్లుగా కొత్త రేషన్ కార్డులకు ఎదురుచూసిన తెలంగాణ ప్రజల నిరీక్షణ ఫలించింది.

# సుప్రీంకోర్టులో జగన్‌కు ఊరట

మరోవైపు జగన్ పై ఉన్న కేసులను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు గతంలో వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది.. రఘురామ కృష్ణంరాజు పిటిషన్ పై జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మల ధర్మాసనం విచారణ జరిపింది.. చివరకు ఆ పిటిషన్‌ను డిస్మస్ చేస్తున్నట్టు వెల్లడించింది.. ఇక, జగన్ బెయిల్ ను రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్ ను ఉపసంహరించుకున్నారు పిటిషనర్.. ఈ పరిణామాలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించినట్టు అయ్యింది..అయితే కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. జగన్‌ను కేసులను రోజు వారీ విచారణ చేపట్టాలని న్యాయస్థానం ఆదేశించింది. జగన్ కేసుల బదిలీకి నిరాకరించిన సుప్రీంకోర్టు, తెలంగాణ హైకోర్టులో జగన్ అక్రమాస్తుల కేసు పర్యవేక్షణ నేపథ్యంలో వేరే రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. అలాగే జగన్ బెయిల్‌ను రద్దు చేయాలన్న పిటిషన్‌పై కూడా ప్రత్యేకంగా విచారణ అవసరం లేదని చెప్పింది. గతంలో సుప్రీంకోర్టు ఎమ్మెల్యే, ఎంపీల కేసుల విషయంలో ఇచ్చిన తీర్పు ఈ కేసుకు కూడా వర్తిస్తుందని సుప్రీం ధర్మాసనం తేల్చిచెప్పింది. ట్రయల్ కోర్టు... రోజు వారీ విచారణకు తీసుకోవాలని, హైకోర్టు కూడా పర్యవేక్షణ చేయాలని అందువల్ల మరో రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర మిశ్రా ధర్మాసనం తేల్చిచెప్పింది. దీంతో పిటిషన్‌ను వెనక్కి తీసుకుంటామని రఘురామ తరపు న్యాయవాది బాలాజీ సుబ్రహ్మణ్యం కోర్టుకు తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం జగన్ బెయిల్ రద్దు, కేసుల ట్రయల్ విచారణ ధర్మాసనం మార్పు చేయాలని రఘురామకృష్ణరాజు సుప్రీం కోర్టులో ఓ పిటిషన్ వేశారు. గతంలో ఈ పిటిషన్‌ను జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం విచారించగా.. ఆ తర్వాత జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్రశర్మ ధర్మాసనం ముందుకు వెళ్లింది.

## ప్రపంచాభివృద్ధిలో భారతదేశ

# యువత కీలక భూమిక

(మొదటి తరువాయి)

తొలగించేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ఢిల్లీలోని కరియప్ప గ్రౌండ్స్‌లో సోమవారంనాడు జరిగిన నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. ఎన్‌సీసీ డవలప్‌మెంట్‌కు గత కొన్నేళ్లుగా ప్రభుత్వ పనితీరు తనకు చాలా సంతృప్తిని ఇచ్చిందని మోదీ అన్నారు. 170 సరిహద్దు ప్రాంతాలు, సుమారు 100 తీరప్రాంత సరిహద్దులకు ఎన్‌సీసీసీ క్యాడెట్లు విస్తరించారని, తద్వారా ఆయా ప్రాంతాల్లో నివసించే వారికి ఎంతో ప్రయోజనం చేకూరిందని చెప్పారు. 'ఒకే దేశం ఒకే ఎన్నికలు'పై డిబేట్‌ను ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు కొనసాగిం చాలని, దేశ యువత భవిష్యత్తుకు ఏకకాలంలో ఎన్నికలు కీలకమని అన్నారు. ప్రతి నెలలోనూ ఎన్నికలు జరుగుతూ పోతుంటే కాలేజీలు, విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు సమయం ఎక్కడ దొరుకుతుందని ప్రశ్నించారు. వికసిత్ భారత్' ఉద్దేశాలపై ఎన్‌సీసీ క్యాడెట్లతో సహా దేశ యవత దృష్టిసారించాలని మోదీ కోరారు. దేశ వికాశంతోనే భారత్ అంతర్జాతీయంగా ఉన్నత స్థాయికి చేరుకుంటుందన్నారు. 2014లో 14 లక్షల మంది ఎన్‌సీసీ క్యాడెట్లు ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 20 లక్షలకు చేరుకుందని, వీరిలో 8 లక్షల మందికి పైగా మహిళలే ఉండటం గర్వకారణమని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద యూనిఫార్మ్‌డ్ యూత్ ఆర్గనైజేషన్‌గా ఎన్‌సీసీ నిలవడం, డిజాస్టర్ మేనేజిమెంట్‌తో సహా అన్ని రంగాలకు ఎన్‌సీసీ సేవలు విస్తరిస్తుండటం ముదావహమని చెప్పారు.

## అమెరికాలో అక్రమ

# వలసదారుల వేట

(మొదటి తరువాయి)

అక్రమ వలసదారుల్ని వేటాడుతున్నారు. అయితే, ఈ చర్యల్ని అనేక సిక్కు సంస్థలు విమర్శిస్తున్నాయి. ఇది తమ మతపరమైన స్థలాల పవిత్రతకు ముప్పుగా భావిస్తున్నారు. ఈ ప్రాంతాల్లోని గురుద్వారాలను సిక్కు వేర్పాటువాదులు, పత్రాలు లేని వలసదారులు సమావేశ స్థలాలుగా ఉపయోగించుకుంటున్నారని నివేదికలు సూచిస్తున్నాయి. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన కొద్దిసేపటికే వలసదారులపై చర్యలు మొదలయ్యాయి. ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఎఅఇ) మరియు కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (అఃఖ) అమలుపై బిడెన్ పరిపాలన మార్గదర్శకాలను రద్దు చేస్తూ, హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తాత్కాలిక కార్యదర్శి బెంజమిన్ హాఫ్‌మన్ ఒక ఆదేశాన్ని జారీ చేశారు. బైడెన్ హయాంలో గురుద్వారాల వంటి ప్రార్థనా స్థలాల్లో, సున్నితమైన ప్రాంతాల్లో ఇలాంటి చర్యల్ని పరిమితం చేసింది. ఇప్పుడు ట్రంప్ అధికారంలోకి రావడంతో గురుద్వారాలను కూడా అధికారులు వదిలిపెట్టకుండా తనిఖీ చేస్తున్నారు. ఈ చర్యలు ఇమ్మిగ్రేషన్ చట్టాలను అమలు చేయడానికి, యూఎస్‌లోకి అక్రమంగా ప్రవేశించిన హత్యలు, రేపిస్టులను పట్టుకోవడానికి అవకాశం ఇస్తుందని ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ పేర్కొంది. అరెస్టులను నివారించడానికి నేరస్తులు ఇకపై అమెరికాలోని పాఠశాలలు, చర్చిలు, ప్రార్థన స్థలాల్లో దాక్కోలేరని చెప్పింది. ఈ పరిణామాలపై సిక్కు అమెరికన్ లీగల్ డిఫెన్స్ అండ్ ఎడ్యుకేషన్ విధాన మార్పుపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ చర్యలతో గురుద్వారాలను తనిఖీ చేయడంపై తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు. గురుద్వారాలు కేవలం ప్రార్థనా స్థలాలు మాత్రమే కాకుండా, సమాజానికి సాయం చేస్తన్నాయని చెప్పారు. ప్రార్థనా స్థలాలతో పాటు ఆసుపత్రులు, పాఠశాలలు మరియు సామాజిక సేవా ప్రదాతలు వంటి ప్రాంతాలకు రక్షణను తొలగించిన విధాన మార్పును సిక్కు కూటమి కూడా విమర్శించింది.

# ప్రయాగ్ రాజ్‌లో అమిత్‌షా

(మొదటి తరువాయి)

చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, యోగా గురు బాబారామ్‌దేవ్ కూడా పుణ్యస్నానమాచరించారు. పుణ్యస్నానం కోసం ప్రత్యేక విమానంలో ప్రయాగ్‌రాజ్ చేరుకున్న అమిత్ షాకు సిఎంయోగి ఆదిత్యనాథ్, ఆయన మంత్రిర్గ సహచరులు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక బిజెపి నేతలు కూడా అమిత్ షాను స్వాగతించారు. మరోవైపు జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళా వైభవోపేతంగా కొనసాగుతోంది. ఫిబ్రవరి 26 వరకు మొత్తంగా 45 రోజుల పాటు జరగనుంది. విదేశాల నుంచి కూడా భక్తులు అధికసంఖ్యలో పోటెత్తున్నారు. ఈనెల 29న మౌని అమావాస్య కావడంతో 8 నుంచి 10 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు(అమృత స్నానం) ఆచరించే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తంగా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం వల్ల 12 లక్షల మందికి తాత్కాలిక ఉపాధి లభించిందని అంచనా. తాత్కాలిక వైద్య శిబిరాలతో 1.5 లక్షల మంది నర్సులు, పారామెడికల్స్, ఇతర వైద్య సిబ్బందికి అవకాశాలు లభించాయి.

# తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

(మొదటి తరువాయి)

పీఎఫ్ డబ్బులు రూ.2,700 కోట్లు చెల్లింపు తదితర డిమాండ్లను యాజమాన్యం ముందు ఉంచారు. డిమాండ్లు నెరవేర్చకుంటే సమ్మెకు దిగుతామని నోటీసుల్లో పేర్కొన్నారు. ' మేనిఫెస్టోలోని అంశాలను ప్రభుత్వం అమలు చేయాలి. ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు, నిర్వహణను ప్రైవేటు కంపెనీలు చేస్తున్నాయి. వాటిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ట్రేడ్ యూనియన్లకు ఎన్నికలు నిర్వహించడం లేదు. యూనియన్లు రద్దు చేసి, కార్మికులకు పనిగంటలు పెంచారు.' అని జేఏసీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున కార్మిక సంఘాల నేతలు బస్ భవన్ వద్దకు చేరుకోవడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నప్పటికీ.. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై స్పందించడం లేదన్నారు. ఆర్టీసీ కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్నారని సంఘాల నేతలు మండిపడ్డారు. ఇలానే నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వానికి తమ తడాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఐదేండ్ల తర్వాత సమ్మె చేయడం ఇదే తొలిసారి అని గుర్తు చేశారు. ఆర్టీసీని ప్రయివేటుపరం చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఒక వేళ అదే కనుక జరిగితే.. వేలాది మంది ఆర్టీసీ కార్మికులు తమ ఉద్యోగాలను కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న ప్రతిపాదనను మరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## మావోయిస్టులకు కాలం చెల్లిందా ?

మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇటీవలి ఎన్‌కౌంటర్లలో వరుసబెట్టి నేతలు నేలకు ఒరిగారు. కేంద్రం కూడా మావోల అణచివేతకు పకడ్బందీ వ్యూహంతో అడుగులు వేస్తోంది. ప్రజల్లో వారికి స్థానం లేకపోవడం కూడా అణచివేతకు వ్యతిరేకత రావడం లేదు. ఎన్‌కౌంటర్లు జరిగినా పెద్దగా స్పందన రావడం లేదు. ఇకపోతేగతంలో తెలంగాణ, ఎపిల్లో వారి పట్టుబాగా ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. ఈ రెండు రాష్ట్రాల్లో పూర్తిగా తుడిచిపెట్టుకు పోయాయి. కేవలం ఛత్తీస్‌ఘడ్‌లో మా÷–తరమే కొంత ప్రభావం చూపుతున్నారు. అదికూడా అడవులకే పరిమితం కావడం, అడపాదడపా చిన్నాచితకగా కార్యక్రమాలు చేపట్టడం వంటివి చేస్తున్నారు. అడవిచుట్టూ ఉన్న గిరిజనులు కూడా తుపాకులకు భయపడి వారికి సలాం కొడుతున్నారు. అయితే ఎన్‌కౌంటర్లలో అందరూ నేలకు ఒరిగినా ఒక్క గిరిజనులు లేదా గిరిజన ప్రజలు కన్నీరు కార్చడం లేదు. కారణమేమంటే మావోలు ప్రజలతో సంబంధాలను వదులుకున్నారు. ప్రజలకు దూరంగా ఉంటున్నారు. ప్రజా ఉద్యమాలు ఆగిపయాయి. ప్రజల పక్షాన కొట్లాడడం లేదు. అందుకే మావోయిస్టు పార్టీ చివరి శ్వాస తీసుకుంటున్నది.నక్సలైట్ విముక్త భారత్ కోసం సాయుధ బలగాలు అత్యంత ధైర్యసాహసాలతో వందలాదిమంది మావోయిస్టులను నేల కూల్చారు. చత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ల్లోని అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్ షా తక్షణ స్పందన ఇది. మావోయిస్టు లకు ఇక స్థానం లేదని, నక్సలిజం అంతరించిందని అన్నారు. తుపాకీతో రాజ్యం సాధించడం కల్ల అని తేలిపోయింది. భారత సైన్యం పెద్ద ఎత్తున విరుచుకుపడుతున్న నేపథ్యంలో మావోయిస్టులు భారీ మూల్యం చెల్లించుకోకతప్పడం లేదు. దేశ సైనిక సంపత్తి,టెక్నాలజీ, ఇతర వనరులతో పోల్చితే మావోయిస్టు పార్టీకి ఉన్న బలం చాలా తక్కువని చెప్పక తప్పదు. అలాగే బయట దేశాల నుంచి అందే సహాయం కూడా బాగా తగ్గిపోయింది. రిక్రూట్‌మెంట్ కూడా ఆగిపోయింది. యువత ఉద్యోగాన్వేషణలో పడింది. చచ్చ ఇసాధించేకన్నా బతికుండగానే సాధించుకోవాలన్న పట్టుదలతో యువత కెరీర్‌పై దృష్టి పెట్టింది. నాటి పీపుల్స్ వార్... మావోయిస్టు పార్టీగా మారాక 'సైనికీకరణ'కు ప్రాధాన్యం పెరిగింది. పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ఏర్పాటు, కంపెనీలు, బెటాలియన్లు, ప్లాటూన్లు పెరిగాయి. దట్టమైన అడవుల్లో, సురక్షిత, దుర్భేద్యమైన ప్రాంతాల్లో మాత్రమే మావోయిస్టు గెరిల్లా ఆర్మీ సంచారం సాధ్యం. అందుకే మావోయిస్టులు ఛత్తీస్ గఢ్‌లోని అబూజ్‌మడ్‌ను బేస్ క్యాంపుగా మార్చుకొని సాయుధ కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. అబూజ్ మడ్ అడవుల్లోకి ప్రభుత్వం వరుస ఎన్‌కౌంటర్లతో ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతం అట్టుడుకుతోంది. ఛత్తీస్‌గఢ్‌ఒడిశా సరిహద్దుల్లో ఇటీవల జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో కనీసం 27మంది మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబంద్ జిల్లాలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి ఉన్నారు. ఆయన తలపై కోటి రూపాయల నజరానా ఉంది. నిఘా వర్గాల పక్కా సమాచారంతో ఛత్తీస్‌గఢ్‌ఒడిశాకు చెందిన సంయుక్త బలగాలు గరియాబంద్ జిల్లా పరిధిలోని కులహాదీ ఘాట్ అటవీ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఛత్తీస్‌గఢ్‌ఒడిశా సంయుక్త బృందాలు ఈ 30, సిఆర్‌పిఎఫ్, కోబ్రా 25 బెటాలియన్‌కు చెందిన జవాన్లు, సిఆర్‌పిఎఫ్ 65, 201 బెటాలియన్‌తో పాటు ఎస్‌ఓజి నువ్వా పాడ బృందం సెర్చింగ్ ఆపరేషన్ చేపట్టాయి. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య అడపదడపా కాల్పులు కొనసాగుతున్నాయి. ఆపరేషన్ సమయంలో ఎస్‌ఎల్‌ఆర్ రైఫిల్‌తో పాటు పెద్ద ఎత్తున ఆటోమేటిక్ ఆయుధాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒడిశా మావోయిస్టు సంస్థ అధిపతి, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డు కూడా ఈ ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగింది. ఈ ఎన్‌కౌంటర్‌తో నక్సలిజానికి మరో గట్టి దెబ్బ తగిలిందని, నక్సల్స్ రహిత భారత్ నిర్మాణంలో భద్రతా బలగాలు పెద్ద విజయాన్ని సాధించాయని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. సిఆర్‌పిఎఫ్, ఎస్‌ఒజి ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పోలీసులు ఒడిశా –ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో సంయుక్త ఆపరేషన్‌లో 27 మంది నక్సలైట్లను మట్టుబెట్టారని అన్నారు. నక్సల్స్ రహిత భారతదేశం కోసం మన సంకల్పం, మన భద్రతా దళాల ఉమ్మడి ప్రయత్నాలతో నక్సలిజం తుదిశ్వాస విడిచిందంటూ తన వ్యాఖ్యానించారు. 2026 మార్చికల్లా చత్తీస్‌గఢ్ నక్సల్స్ రహిత రాష్ట్రం కాగలదని రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ అన్నారు. పోలీసులు, సీఆర్ పీఎఫ్ జవాన్ల సాహసం వల్లనే ఇది సాధ్యమవుతోందని చెబుతూ వారికి శాల్యూల్ అన్నారు. నిరుడు వివిధ ఎన్ కౌంటర్లలో దాదాపు 219 మంది నక్సల్స్ హతమయ్యారు. ఇకపోతే ఇండియాలో మావోయిస్టు పార్టీ 'నూతన ప్రజాస్వామిక విప్లవ' లక్ష్యాన్ని చేరుకోగలదన్న ఆశలు ఎప్పుడో అడుగంటాయి. అందుకు తగిన వాతావరణం కూడా లేకుండా పోయింది. ప్రజలంతా సొంతంగా భూమికోసం, భుక్తి కోసం పోరాడుతున్నారు. వారికి అండగా మావోయిస్టులు ఎక్కడా కానరావడం లేదు. తాజా పరిస్థితుల్లో ఉనికి అన్నది మావోయిస్టులకు ఒక సవాల్ అని చెప్పక తప్పదు. తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం వస్తుందన్న నినాదానికి కాలం చెల్లింది. విప్లవ యుద్ధం అనేది ప్రజలను సమీకరించడం ద్వారా, వారిపై ఆధారపడటం ద్వారా మాత్రమే సాధించగలం. అయితే ఈ దేశంలో మావోయిస్టు పార్టీ చేస్తున్న పోరాటాల్లో ప్రజల భాగస్వామ్యం లేకుండా పోయింది. ప్రజలతో సంబంధం లేకుండా చేస్తున్న పోరాటాలకు కాలం లేదన్న విషయం బలపడిపోయింది. చెల్లదని కూడా తేలిపోయింది. మావోయిస్టులు బాగా బలపడ్డ సందర్భాల్లో ప్రభుత్వాలు ఇంత శక్తిమంతంగా లేవు. అలాగే ప్రజలు కూడా బలంగా మావోయిస్టుల వెంట నడిచారు. మేధావులు, పత్రికలు కూడా అండగా నిలిచాయి. ఏ విప్లవమైనా ప్రారంభించే ముందు పరిస్థితులను సంపూర్ణంగా అధ్యయనం చేసి అంచనా వేయాలని కూడా మార్క్స్, ఎంగెల్స్ చెప్పారు. అలాంటి అంచనాల్లోనూ మావోయిస్టు పార్టీ విఫలమైందన్న భావన కలుగుతోంది. ప్రపంచంలో సోషలిస్టు శిబిరాలు కూలిపోయాక, పెట్టుబడిదారీ వ్యవస్థ, స్వేచ్ఛా వాణిజ్యం వర్ధిల్లుతున్నవి. ఈ దశలో భారతదేశంలో విప్లవం విజయవంతం కావడంపై అనుమానాలు సహజం. విప్లవం పతాక స్థాయికి చేరడానికి భారత్ చాలా దూరంలో ఉన్నది. విప్లవకారులు అత్యుత్సాహంతో కేవలం సాయుధ పోరాటాన్ని మాత్రమే ఆశ్రయించారన్న విమర్శలున్నవి. ప్రజలకు దూరంగా చేసే పోరాటం ఎప్పటికీ నిలబడదు. ప్రజాస్వామ్యంలో ప్రజలను దూరం పెట్టిన రాజకీయ పార్టీలే మట్టి కరుస్తున్నాయి.

# ఆర్థిక వృద్ధికి మార్గం ఏది?



ప్రభుత్వం తరఫున వకాల్తా పుచ్చుకుని మాట్లాడేవారంతా– అటు కన్సల్టెన్సీ సంస్థల మొదలు ఇటు ఆర్థిక వ్యవహారాల మీద రాసే పత్రికల వరకూ – అందరూ ఇప్పుడు ఒకటే పాట అందుకున్నారు. దిగజారిపోతున్న భారతదేశ ఆర్థిక వృద్ధి రేటు మళ్ళీ పుంజుకోవాలంటే దేశీయంగా వినిమయాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలంటూ వారంతా ఘోషిస్తున్నారు. ఈ బృందంతో తాజాగా ఇప్పుడు రిజర్వు బ్యాంకు కూడా గొంతు కలిపింది. పారిశ్రామికవేత్తల 'వేటాడే జంతు ప్రవృత్తి'ని మళ్ళీ ప్రేరేపించాలంటే తక్షణమే దేశీయ వినిమయాన్ని పెంచాల్సిందేనంటూ తాజా బులెటిన్‌లో ఆర్‌బీఐ పేర్కొంది. వాళ్ళందరూ చెప్తున్నట్టు 2024–25లో మన దేశ ఆర్థిక వృద్ధిరేటు ముందు అనుకున్న 7 శాతం బదులు 0.5 శాతం తగ్గి 6.5 శాతంగా ఉండబోతోందన్నదే వాస్తవమైతే ఇంత ఆందోళన పడిపోవడం దేనికి? 6.5 శాతం వృద్ధి రేటు గనుక ఉండేట్టయితే అదేమీ అంత దిగజారిపోవడం కాదు. అర్జెంటుగా 'వేటాడే జంతు ప్రవృత్తి'ని ప్రేరేపించాల్సిన అగత్యమూ లేదు. ఐనా వాళ్ళంతా ఇంత ఆందోళన పడుతున్నారంటే వాళ్ళు చెప్తున్న జీడీపీ లెక్కలన్నీ తప్పుల తడకలన్నమాట. అతి అంచనాలు వేసి మనకు చూపిస్తూ వచ్చారన్నమాట. ఇక ఆర్‌బీఐ మాట్లాడుతున్న 'దేశీయ వినియోగం' అనేది శ్రామిక ప్రజల వినియోగం కాదు. కేవలం పట్టణ మధ్య తరగతి వినియోగం మాత్రమే. ఒకవేళ శ్రామికవర్గ పేదల వినియోగాన్ని పెంచాలని అనుకుంటే అందరికీ వేతనాల స్థాయిని పెంచితే సరిపోతుంది. చట్ట ప్రకారం చెల్లించవలసిన కనీస వేతనాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయిస్తే చాలు. కాని ఎల్ అండ్ టీ చైర్మన్ వారానికి 90 గంటలు పని ఉండేలా పెంచాలని డిమాండ్ చేశాడు. తక్కిన ఏ పరిశ్రమాధిపతీ అతనితో విభేదించలేదు. అతను కోరినదే గనుక అమలైతే అప్పుడు మన ఫ్యాక్టరీలన్నీ జర్మన్ నాజీ నిర్బంధ శిబిరాలుగా మారుతాయి. వాటిలోకి వెళ్ళినవాళ్ళు మళ్ళీ తిరిగి రావడం అంటే శవాలుగానే! ఇళ్ళల్లో భార్యల కళ్ళల్లోకి చూసుకుంటూ కాలాన్ని వృధా చేసేకన్నా ఆ సమయాన్ని డ్యూటీలో వెచ్చించడం మంచిదని ఆ ఎల్ అండ్ టీ చైర్మన్ వ్యాఖ్యానించాడు! జర్మనీలోని ఆష్విజ్ కాన్సెంట్రేషన్ క్యాంప్ దగ్గర "పని చేయడం ద్వారానే స్వేచ్ఛ పొందుతారు" అన్న బోర్డు ఉండేది. ఇతగాడు చెప్పినది చూస్తే ఆ బోర్డు గుర్తుకొస్తోంది. ఏదేమైనా, యజమానులు పని గంటలు పెంచాలంటున్నారే తప్ప వినిమయ శక్తి పెంచుతాం అని, లేదా వేతనాలను పెంచుతాం అని చెప్పడం లేదు. మరి పట్టణ మధ్య తరగతి ప్రజల వినిమయ శక్తిని పెంచడానికి ఏం చేయాలని సూచిస్తున్నారు? ఆహార వస్తువుల ధరల పెరుగుదలను నియంత్రించాలని సూచిస్తున్నారు. అలా చేస్తే ఇతర వినిమయ వస్తువుల కొనుగోళ్ళు పెరుగుతాయని అంటున్నారు. ఆహార వస్తువుల ధరల నియంత్రణ చేయవలసిందే. కాని దానివలన పట్టణ మధ్య తరగతి ప్రజల వినియోగం కొత్తగా పెరిగిపోయేది ఎంత? వారి ఆదాయాల్లో ఇప్పుడు ఆహార వస్తువుల కొనుగోలు కోసం ఎంత శాతం ఖర్చు చేస్తున్నారు? శ్రామిక వర్గం అయితే తమ ఆదాయంలో అత్యధిక శాతం ఆహార వస్తువుల కొనుగోలుకే వెచ్చిస్తున్నారు. వాటి ధరలు పెరిగితే వాటి వినియోగం పడిపోతుంది. బడా పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకుల ప్రధాన వినియోగదారులు పట్టణ మధ్యతరగతి ప్రజలు. ఆహార వస్తువుల ధరలను నియంత్రించినంత మాత్రాన ఆ సరుకుల డిమాండ్ పెరిగేది పెద్దగా ఏమీ ఉండదు. వాణిజ్యాన్ని పూర్తిగా సరళతరం చేశాక నయా ఉదారవాద వ్యవస్థలో ఆర్థికవృద్ధి వేగం పుంజుకోవాలంటే ఎగుమతులు పెరిగితేనే సాధ్య పడుతుంది. దేశీయంగా తాత్కాలికంగా రియల్ ఎస్టేట్ మార్కెట్ పుంజుకున్నప్పుడు అది కూడా వృద్ధికి తోడ్పడవచ్చు. కాని అది నిలకడగా ఉండేది కాదు. ఎగుమతుల మార్కెట్ విస్తరిస్తేనే వృద్ధి వేగం పెరుగుతుంది. ఇంతవరకూ ప్రభుత్వం కూడా ఎగుమతులను పెంచడం ద్వారా వృద్ధి జరగాలనే చెప్తూ వస్తోంది. మరి ఇప్పుడు ఉన్నట్టుండి ఆ విషయాన్ని వదలిపెట్టి దేశీయ డిమాండ్‌ను పెంచుకోవాలని ఎందుకంటు న్నారు? నయా ఉదారవాద వ్యవస్థ పరిధి లోపల వాళ్ళు కోరుతున్నట్టు దేశీయ డిమాండ్‌ను పెంచుకోవడం సాధ్యపడేదేనా? రుణాలను మరింత ఎక్కువ మొత్తంలో అందించడమో, లేక రుణాల మంజూరును మరింత సరళతరం చేయడమో పరిష్కారం కాదు. దాని వలన పట్టణ మధ్య తరగతి కూడా తమ వినియోగాన్ని పెంచుకుంటారని భావించలేము. తాత్కాలికంగా అప్పులు తీసుకుని సరుకులు కొన్నా, ఆ అప్పుల వాయిదాలు కట్టడానికి ఆ వెంటనే ఎక్కువ మొత్తాన్ని ఆదాయం నుంచి కేటాయించాల్సి వస్తుంది. అప్పుడు మళ్ళీ డిమాండ్ పడిపోతుంది. అందుచేత పట్టణ మధ్య తరగతి మరింత ఎక్కువ అప్పు కావాలని కోరుకోరు.

# ఆలస్యంగా మేల్కొన్నా..

కాస్త ఆలస్యంగా మేల్కొన్నా.. సరైన దారిలోనే నేడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి అడుగులు వేయడం హర్షణీయం. ఆ అడుగులు ఈ దిశగా పడితేనే రాష్ట్ర ప్రయోజనాలకు దోహదపడుతాయి. ఏ మాత్రం తప్పటడుగులుగా మారినా రాష్ట్రాల హక్కులకు ప్రమాదం వాటిల్లక మానదు. నిజానికి కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూజీసీ నిబంధనలను గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. వారితో రేవంత్ రెడ్డి ఈపాటికే గొంతు కలిపి ఉంటే ఇంకా బాగుండేది. ఇప్పటికైనా తెలంగాణ సీఎం కేరళ, తమిళనాడు రాష్ట్రాలతో కలిసి ఉద్యమిస్తామనడం ఆహ్వానించ దగ్గ పరిణామం.




విశాల భావాలతో విలసిల్లాల్సిన విశ్వవిద్యాలయాలను కాషాయ రాజకీయ కేంద్రాలుగా మార్చాలన్న కమలనాథుల ఆలోచనల అమలులో భాగమే నేటి యూజీసీ ముసాయిదా. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల నియామకంపై గవర్నర్లకు పూర్తి అధికారం కల్పిస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) జారీచేసిన ముసాయిదా నోటిఫికేషన్ రాష్ట్రాల హక్కులను పాతరేయడమే. సహజంగా యువతలో ఉరకలెత్తే తార్కిక ఆలోచనలకు ఊతమివ్వకుండా నిరర్థక భావోద్వే గాలను వారి బుర్రలోకి జొప్పించే ప్రయత్నాలను అధికారికంగా చేయడమే తాజా నిబంధనల ఉద్దేశ్యం. యూజీసీ నిబంధనల ముసుగులో వర్సిటీలపై అధిపత్యం కోసం కేంద్రం ప్రయత్నిస్తున్నదని మన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు ముమ్మాటికీ నిజం. ఉన్నత విద్యా వ్యవస్థను కాషాయికరించాలనుకోవడం మోడీ తలంపులో భాగమే. అదే జరిగితే రాష్ట్ర ప్రభుత్వాల పాత్రను నామమాత్రం చేయడమే. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమే కాదు.. మన సంస్కృతిపై దాడి కూడా. బహుభాషలు, విభిన్న సంస్కృతులు, విభిన్న ఆకాంక్షల సమాహారం మన దేశం. వాటిపై దాడి జరిగితే దేశం మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ఇలాంటి దాడులను తిప్పికొట్టాల్సిన ఆవశ్యకత నేడు అన్ని రాష్ట్రాలపైనా ఉంది. విశ్వవిద్యాలయాలంటేనే మేధో నిలయాలు! వేనవేల చర్చలకు, భావాల సంఘర్షణలకు, నూతన ఆవిష్కరణలకు కేంద్రాలు! ఒక్క మాటలో చెప్పాలంటే భవిష్యత్ దేశ నిర్మాణం జరిగేది అక్కడే. అటువంటి చోట కనీసం పీహెచ్‌డీ నెట్ అర్హతలు లేని వారితో సాంకేతికత, నాటకం, సంగీతం, దృశ్య, ప్రదర్శన కళలు, శిల్పం, యోగా వంటి సబ్జెక్టులు బోధించాలని చూడడం ఆందోళనకరం. సంస్థలకు నాయకత్వం వహించే వ్యక్తి ఆదర్శప్రాయంగా, అందరికీ ఆమోద యోగ్యుడిగా ఉండాలి. కానీ, తాజా మార్గదర్శకాల ప్రకారం ప్రయివేటు రంగానికి చెందిన వారితో పాటు, ఎటువంటి విద్యానుభవమూ లేని వారిని కూడా వైస్ ఛాన్సలర్లుగా నియమించే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే ఇదంతా జరిగేది గవర్నర్ కన్నుసన్నల్లోనే! ఇప్పటికే రాష్ట్రాల్లో గవర్నర్లు వ్యవహరిస్తున్న తీరు అనారోగ్యకరంగా ఉన్నది. తాజాగా వీసీల నియామక బాధ్యత కూడా వారికే అప్పగించడమంటే రాష్ట్రప్రభుత్వాలను మరింత ఇబ్బందులకు గురి చేయడమే వారి హిడెన్ ఎజెండాగా ఉంది. విద్యా వ్యవస్థకు ప్రమాదకరంగా ఉన్న ఇలాంటి నిబంధనలను ఫిబ్రవరి 5లోగా వెనక్కి తీసుకోవాలని యూజీసీకి స్పష్టం చేయాల్సిన బాధ్యత విద్యావేత్తలు, అధికారులపై ఉంది. మతతత్వ, కార్పొరేట్ శక్తుల కలయికగా నరేంద్రమోడీ ప్రభుత్వం ఉందన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే అనేక కీలక రంగాలను సంఘ్ పరివారంతోనూ, ఆ భావజాలంతోనూ నింపిన ఘనత కేంద్ర సర్కారుకు ఉంది. ఇప్పుడు ఉన్నత విద్యా రంగాన్ని అటువంటి మౌఢ్యపు ఆలోచనలతో మెదళ్లను నింపుకున్న వారితోనూ, ఆ భావజాలాన్ని ప్రచారం చేసే వారి తోనూ నింపివేయడానికే ఈ కుటిల ఎత్తుగడలకు పాల్పడుతున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. పనిలోపనిగా ఉన్నత విద్యను పూర్తి స్థాయిలో వ్యాపారమయం చేసి తమ కార్పొరేట్ స్నేహితుల ఆకాంక్షలను నెరవేర్చడానికి కూడా ప్రతిపాదిత మార్పులు ఉపయోగపడతాయి. అందుకే, రాష్ట్ర ప్రభుత్వాలతో, విద్యారంగనిపుణులతో ఏ మాత్రం చర్చించకుండా, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం, యూజీసీ ఈ ముసాయిదాను రూపొందించి విడుదల చేశాయి. ఈ చర్య పూర్తిగా అప్రజాస్వామికం! యూనివర్శిటీలు, ఇతర ఉన్నత విద్యాసంస్థల నిర్వహణ కోసం అవుతున్న ఖర్చులో 80 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తున్నాయి. అయితే, ఈ వాస్తవ పరిస్థితులు, రాజ్యాంగ నిర్దేశాలను కేంద్రంలోని మోడీ సర్కారు నామమాత్రంగా కూడా పట్టించుకోవడం లేదు. అందుకే, కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు ఈ చర్యపై తీవ్రంగా స్పందించాయి. రెండు రాష్ట్రాలు ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మా నాలు చేశాయి. ఈ దిశగా తెలంగాణ శాసనసభలో కూడా తీర్మానం చేసి సీఎం తన చిత్తశు ద్ధిని చాటుకోవాల్సిన అవసరం ఉంది. ఉన్నత విద్యను కాషాయీకరించడాన్ని, వ్యాపా రమయం చేసే ఎత్తుగడలను తిప్పికొట్టడానికి జరిగే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి. రాజ్యాంగాన్ని, అది నెలకొల్పిన విలువలను రక్షించుకోవాలి. అప్పుడే దేశాన్ని కాపాడుకోగలిగిన వారమవుతాం.

# జై బిసి...! జై పూలే..!!

ప్రజా స్వేచ్ఛ....

దళ్ మరియు సమాజ్ వాది పార్టీలు ఏర్పడి అధికారంను కైవసం చేసుకున్నాయి. ఇక్కడ తెలంగాణలో ఒక చాకలి ఐలమ్మ, పండుగ సాయన్న, సర్వాయి పాపన్న స్ఫూర్తిగా బిసిల పార్టీ రావాల్సి ఉంది. బిసి వాదం బలపడితే బిసి రాజకీయ పార్టీ కచ్చితంగా వస్తుంది. ఒక నిస్వార్థ, నిజాయితిగల యువ నాయకుడు జనాలను ఆకర్షించే కరిష్మా ఉన్న వ్యక్తి రావాలి. ప్రజలను తన చుట్టూ ర్యాలీ చేయించుకోవాలి. ఒక సమర్థ, చురుకైన నాయకత్వం నేడు అవసరముంది. ఉద్యమము విస్తృతమైతే ఆటోమేటిక్ గా ఆవిర్భవిస్తారు. ఇప్పుడు రాష్ట్రంలో జరగబోయే పంచాయతి ఎన్నికల్లో బిసిలు పాగా వెయ్యాలి. ఎంఎల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించు కోవాలి. భారత రాజముద్రలో నాలుగు సింహాలు ఉంటాయి. అవి ఓసి, బిసి, ఎస్సి, ఎస్టీ సింహాలు. ఇప్పుడు రాజ్యాధికారంలో ఓసీలు సెంటర్ గా, అటు ఇటు ఎస్సీ, ఎస్టీల సింహాలు కనిపిస్తున్నాయి. బిసి సింహము వెనుకకు నెట్టివేయబడినది. ఇప్పుడు రాజ్యాధికారము కొరకు అడ్డంకులను ఛేదించుకోని ముందు వరుసలోకి రావాల్సి ఉంది. ముందు వరసలో సెంటర్లో ఉన్న అల్పసంఖ్యాక ఆధిపత్య వర్గాన్ని వెనక్కి పంపాల్సి ఉంది. ఈ కనిపించని నాలుగో సింహం బిసి నిద్రలేచి విజృంభించాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు తెలంగాణలో బిసి వాదం చాప కింద నీరుల విస్తరిస్తుంది. ఇలాగే కొనసాగితే రాబోయే కొద్ది రోజులలో బిసి రాజ్యాధికారం వస్తుందని అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదనిపిస్తుంది జై బిసి..! జై పూలే..!![1/27, 11:52 AM] Chiranjeevi.Sir. Ias: కనిపించని నాలుగో సింహమే బిసిదున్నపోతుకు గడ్డి పెట్టి బర్రెకు పాలు పితికినట్లు ఉంది నేడు మన దేశంలో బిసిల పరిస్థితి. మెజారిటీ (60 శాతం) ప్రజలైన బిసిలు అగ్రవర్ణ ,ఆదిపత్య కులాలకు ఓటు వేసి, పనుల కొరకు వారి చుట్టూ తిరిగుతూ, పనులు కాక అయ్యో మాకు అన్యాయం జరుగుతుంది అని గగ్గోలు పెడుతున్నది కూడా బిసిలే. తమ నాయకులను తాము ఎన్నుకోకుండా మందుకో, డబ్బుకో అమ్ముడు పోయే ఓటర్లుగా నేడు ముద్రపడి పోయినారు. తమ బతుకులను తామే తీర్చేదిద్దుకోక ఎవరో అగ్రవర్ణాల వాళ్లు వచ్చి బాగుపరుస్తారు అనే భ్రమలో మోసపోతున్నారు. స్వాతంత్ర్యనంతర 77 సంవత్సరాల కాలంలో బిసిలు అన్ని రంగాలలో తీవ్రంగా అన్యాయమునకు గురైనారు. అటు సకాలంలో విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు లేక, అభివృద్ధికి పథకాలు లేక కుదేలై పోయినారు. రాజకీయ రంగంలో రిజర్వేషన్లు లేక చతికల పడ్డారు. భారత రాజ్యాంగంలో వెనుకబడిన కులాలుగా కాకుండా వెనకబడిన తరగతులుగా నిర్వచింపబడి సామాజిక న్యాయం అందడంలో దశాబ్దాలుగా వేచి చూడాల్సి వస్తుంది. కనీసం వారి కులాల సంఖ్య, జనాభా తెలిపే లెక్కలు లేవు, కులగణన చేయండి అని అడుక్కునే దుర్భర పరిస్థితి దాపురించింది. ఇప్పుడు కావలసింది: బిసిలలు రాజకీయ చైతన్యముతో తమ హక్కులు, అధికారంలో వాటా కొరకు ప్రజాస్వామ్యయుతంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది..

## అందుకు బిసిలు చేయాల్సింది ఏమిటంటే....

1. బానిస మనస్తత్వం విడ నాడండి : తాము పాలనకు పనికిరాము, అగ్రవర్ణాల సేవకులమనే ఆత్మ న్యూనత భావనను వదిలేయాలి. పక్క రాష్ట్రాలలో బిసిలు ముఖ్యమంత్రులుగా అయ్యి రాజ్యాధికారం చెలాయిస్తూ ఉంటే మనం ఇక్కడ శాసకులుగా కాక యాచకులుగా బ్రతుకుతున్నాము. ఎంతోమంది అద్భుతమైన బిసి లీడర్లను ఈ దేశానికి అందించినారు బిసిలు. స్వాతంత్ర అనంతరము అన్నాదురై, కరుణానిధి, కర్పూరీ ఠాకూర్, మూలయం సింగ్ యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్, శరద్ యాదవ్, మొదలగు వారు ఉన్నారు. మన రాష్ట్రంలో పుంజాల శివశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, గౌతు లచ్చన్న, అర్గుల్ రాజారామ్, కృష్ణస్వామి ముదిరాజ్, బొమ్మగోని ధర్మబిక్షం మొదలగు వారు ఇచ్చిన స్ఫూర్తిని మనలో నింపుకొని రాజకీయ రంగంలో ముందుకు దూసుకెళ్దాం. బిసిలలో డబ్బు ఉన్న ఆసాములు ముఖ్యంగా యువత రాజకీయాలలోకి రావాలి. ఈ దేశానికి దిశా, దశా నిర్దేశం చేయాలి. మన బ్రతుకులు బాగుపడాలంటే మన చేతిలోనే అధికారం ఉన్నపుడే అది సాధ్యమవుతుంది. మేమెంతో మాకు అంతా వాటా అంటూ నినదిస్తూ ముందుకు సాగాలి. తెలంగాణలో జరిగిన అన్ని ఉద్యమాలలో త్యాగాలు బిసిలవి భోగాలు అగ్రవర్ణల వాళ్లవి. ఇక ఆ ఆటలు సాగనివ్వం అనే ఆత్మస్థైర్యంతో, నినాదంతో ముందుకు దూసుకెళ్లాలి. ఆటో నడిపే వారు కూడా మేము అధికారమునకు అనర్హులమా? మేము ఎందుకు రాజకీయ పదవులు చేపట్టవద్దు? అనే ఆత్మవిశ్వాసంతో ముందుకు వచ్చి రాజకీయ ముఖచిత్రం మార్చాలి. బిసి లంటే బ్యాక్వర్డ్ క్యాస్ట్స్ కావు బ్రిలియంట్ క్యాస్ట్స్ అనే లాగా పట్టుదలతో కృషి చేయాలి.

2. బిసిలలో బిసి వాదం లేదు – కులవాదం తప్పు: తెలంగాణలో బిసిలు 134 కులాల సమాహారం. ఇందులో ఏ బి సి డి ఈ కేటగిరిలు ఉన్నవి. అంతేకాకుండా ప్రభుత్వం 2017 సంవత్సరంలో 35 కులాలను అత్యంత వెనకబడిన కులాలుగా గుర్తించింది. జనాభాపరంగా కొన్ని కులాలు పెద్ద సంఖ్యలో జనాభా కలిగి ఉన్నాయి. ఉదాహరణకు ముదిరాజ్, యాదవ, మున్నూరు కాపు, గౌడ, పద్మశాలి, పంచాయిన, రజక, గంగపుత్ర, నాయి బ్రాహ్మణ, పెరిక, కుమ్మరి మొదలైనవి. కానీ ఈ కులాలు కేవలం తమ కులం ఓట్లతోనే రాజకీయ అధికారాము చేపట్ట లేమనే విషయాన్ని గ్రహించాలి. ఏ కులానికి ఆ కులం వ్యవస్థీకృతమై ఉండి బిసిలుగా ఏకీకృతం కాలేక పోతున్నారు. బిసిలలో అనేక రకాల వృత్తుల వాళ్ళు ఉన్నారు. వ్యవసాయ ఉత్పత్తి కులాలు, సేవా కులాలు, వృత్తి కులాలు, సంచార కులాలు, అర్ధసంచార కులాలు, ఆశ్రిత కులాలు ఉన్నాయి. వీరందరినీ ఏక తాటిపైకి తేవడం కష్టము కావచ్చు, కానీ అసాధ్యమేమీ కాదు. కొన్ని ఉమ్మడి అంశాలపై ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు సెన్సెస్ లో కులగణనకు, రిజర్వేషన్ల పెంపుకు, సబ్ ప్లాన్ అమలుకు, ఎన్నికలలో రాజకీయ అధికారం చేపట్టడానికి బిసిలు ఏకత్వం సాధించాలి. ఈ రోజు బిసిలు పార్టీల వారీగా చీలిపోయి ఉన్న కారణంగా తాము ఐక్యంగా ఉంటే రాజకీయ అధికారాన్ని సొంతం చేసుకోవచ్చు అనే విషయమును గ్రహించలేక పోతున్నారు. ఇప్పటికైనా కుల వాదమును పక్కనపెట్టి బిసి వాదం, బిసి నినాదంతో ముందుకు వెళ్దాం. బీహార్ లొ లవ కుశ నినాదంతో కుర్మి మరియు కోయేరి కులాల కలయికతో నితీష్ కుమార్అధికారం లోకి వచ్చారు. గతములో గుజరాత్ KHAM (కోలి,హరిజన,ఆదివాసీ,ముస్లిం)ఉత్తర ప్రదేశ్ లో యాదవ, ముస్లిం పొత్తు అలాగే మాయావతి దళిత్,బ్రాహ్మణ్, ముస్లిం మొదలగునవి ఇలాంటి ప్రయోగాలు జరిగి విజయ వంతమయ్యాయి. ఇక్కడ తెలంగాణలో కూడా కేవలం ఒక ఐదు మెజారిటీ కులాలు కలిస్తే తెలంగాణ రాష్ట్రంలొ రాజకీయ సునామి సృష్టించ వచ్చు. అధికారం అంది పుచ్చు కోవచ్చు.

3. బిసి వాదం వ్యాప్తి చేయాలి: ఈ స్వతంత్ర భారతంలో అత్యంత దగాపడ్డ, విపక్షతకు గురైన జాతి ఏదైనా ఉందంటే అది బిసి బిడ్డలు మాత్రమే. అన్ని రంగాలలో అణగద్రొక్కబడి, నేడు రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇతర ప్రభుత్వ ఉచితల పై (ప్రభుత్వాలు విదిలించే ఎంగిలి మెతుకులపై) ఆధారపడి జీవించాల్సిన దుస్థితి ఏర్పడింది. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు లేక చదువుకున్న పిల్లలు కూలీనాలి (gig workers) ప్రైవేటు వాహనాల డ్రైవర్లు, ఫుడ్ డెలివరీ బాయ్స్, ఇళ్లలో పనిచేసే పని మనుషులుగా బ్రతికే దుస్థితి వచ్చింది. మన ఉద్యోగాలు అగ్రవర్ణాలు తన్నుకు పోతున్న కానీ మనకు సోయి లేదు. ఇప్పుడు బిసిలు మనుగడ కోసం పోరాటం చేయాల్సిన దయనీయ పరిస్థితి ఉత్పన్నమైనది. కేవలం హైదరాబాద్, ఇతర కొన్ని పట్టణ ప్రాంతాలలో పనిచేస్తున్న బిసి సంఘాలు పల్లెబాట పట్టాలి. జరుగుతున్న అన్యాయాలను ఎత్తిచూపుతు బిసి వాదమును గడపగడపకు తీసుకెళ్లి బిసి ప్రజలలో చైతన్యం తీసుకురావాలి. రాజకీయ అధికార కాంక్షను రగిల్చి రాజ్యం వీర భోజ్యం అని వివరించాలి. ప్రజలను సంఘటితపరచి సమస్యపై ప్రజాస్వామ్యయుత పోరాటానికి సమాయత్త పరచాలి. అప్పుడే బిసిల రాజ్యాధికారకాంక్ష నెర వేర్చడానికి మార్గం సుగమం అవుతుంది.

4. బిసిలు – రాజకీయ పార్టీలు: ఇప్పుడున్న ప్రతి జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలన్నీ బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలివేసినవే. బిసిలు అంటే అగ్రవర్ణ ఆదిపత్యంలోని రాజకీయ పార్టీల దృష్టిలో కేవలం డబ్బులకు, మద్యంకు అమ్ముడుపోయే మనషులు. రాజకీయ పార్టీలలోని బిసి నాయకులు ఎన్నికల అప్పుడు తాము బిసిలమని చెప్పుకొని, గెలిచిన తర్వాత కొందరు ఆ విషయమును మర్చిపోయి బిసిల సమస్యల పరిష్కారానికి పాటుపడకుండా అగ్రకులాల చేతిలో ఉన్న రాజకీయ పార్టీ ఆధిపత్య నాయకులకు ఊడిగం చేస్తున్నారు. మరికొందరు బిసిల కొరకు చేయాలని ఉన్న బిసి వాదం బలంగా లేదనే ఉద్దేశంతో తమ ఆత్మ సాక్షిని చంపుకొని వారిని మోసం చేసుకుంటున్నారు. రాజకీయపార్టీ లైన్ దాటి మాట్లాడడానికి జంకుతున్నారు. ఓటర్లు కూడా మన బిసి నాయకులకు ఓట్లు వేసిన ప్రయోజనం ఏమి లేదు. చివరకు వారు కూడా అగ్రవర్ణాల సేవకులే కదా అని అగ్రవర్ణాలకే ఓటు వేసి బిసి నాయకులను ఓడించే పరిస్థితికి వచ్చారు. రాజకీయ పార్టీలు కూడా గెలుపు గుర్రాలు కావాలి అనే భావనతో, బిసిలకు సీట్లు ఇచ్చిన వారు గెలవరు అని చెబుతూ ధన బలం, కండ బలం ఉన్న అగ్ర కులస్తులకు సీట్లు ఇచ్చుకుంటున్నారు, ప్రజలను అనేక ప్రలోభాలకు గురిచేసి గెలిపించుకుంటున్నారు. ఇలాంటి విషవలయన్ని అర్థం చేసుకోలేక ఇప్పుడు బిసిలు గందరగోల అయోమయ పరిస్థితులలో ఉన్నారు. ఎవరికి ఓటు వేయాలనే విషయాన్ని తేల్చుకోలేక పోతున్నారు



కుమ్మరి హక్కుల పోరాట పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## –ఈ సమస్యకు పరిష్కారమేమిటి?

5. దీనికి పరిష్కారము: బిసిలు మొదట సంఘటితం కావాలి, బిసి భావజాల వ్యాప్తి ఒక సునామి ల జరగాలి, కొత్తతరం ముఖ్యంగా బిసి యువత రాజకీయాలలోకి రావాలి. సమస్యలపై సంఘటితంగా ఉద్యమించాలి. ఉద్యమాలు బిసిలకు కొత్త ఏమీ కాదు అనే విషయమును గుర్తుపెట్టుకోవాలి. బీసీల ఓటు మన బిసి నాయకులకే అనే విషయాన్ని స్పష్టం చేయాలి. వారికే ఓటు వేయాలి. బిసి నాయకులలో చాలామందికి తమ బిసిల పక్షాన మాట్లాడాలని ఉన్న, వారు తమ మనసు చంపుకొని అగ్రవర్ణ రాజకీయ పార్టీలలో పనిచేస్తున్న వాళ్లు ఉన్నారు. మన బిసి నాయకులను అగ్రకుల మీడియాలు లక్ష్యంగా పెట్టుకొని వారిని తీవ్రంగా అగౌరవ పరుస్తున్నారు. వారి ప్రతిష్ట మంట కలుపు తున్నారు. ఎంతైనా మనవాడు మనవాడే ఎట్టి పరిస్థితుల్లోబిసిలు బిసిలకే ఓటు వేసేలాగా ఒట్టేసి పనిచేయాలి. ఏ రాజకీయ పార్టీ అయినా బిసిలకు అన్యాయం చేస్తే ఆ పార్టీలను ఎన్నికలలో సమాధి చేయాలి. ఇక చివరగా బిసిల రాజకీయ పార్టీ తప్పకుండా ఆవిర్భవించాల్సిన అవసరము ఉంది. బిసి వాదం గట్టిగా లేకుండా రాజకీయ పార్టీ పెట్టిన ఆ పార్టీ మనుగడ సాధించలేదు. బిసి ప్రజల ఆమోదం పొందదు. అందుకే గతంలో కొందరు రాజకీయ పార్టీలు పెట్టి భంగపడ్డారు. ఇప్పుడు తెలంగాణలో ఉద్యమ శూన్యత ఉంది. గత 80 సంవత్సరాల చరిత్ర చూసినట్లయితే ప్రతి 10, 15 సంవత్సరములకు ఒకసారి ఏదో ఒక ఉద్యమము పెద్ద ఎత్తున తెలంగాణలో ముందుకు దూసుకు వస్తుంది. 1940వ దశకంలో నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటము. 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుతో 1960 దశకంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర తొలి దశ ఉద్యమము, 1980 దశకంలో తెలుగు ఆత్మగౌరవ భావంతో ప్రాంతీయ పార్టీ ఆవిర్భావం, 1990లో భూస్వామ్య ఫ్యూడల్ వ్యవస్థలకు వ్యతిరేకంగా మావోయిస్టుల ఉద్యమము, 2000 దశకంలో తెలంగాణ మలిదశ ఉద్యమాలు. ఇప్పుడు మిగిలిపోయిన ఉద్యమము బిసి ఉద్యమమే. అందుకే బిసిలు సంఘటితమై తమ రాజ్యాధికారం కొరకు పోరాడాలి. బిసిల ఆధ్వర్యంలో రాజకీయ పార్టీ రావాల్సిందే. ద్రవిడ ఉద్యమాన్నీ ముందుకు తీసుకుపోవటానికీ తమిళనాడులో డిఎంకె పార్టీలు వచ్చాయి. అలాగే లోహియా సోషలిస్టు సిద్ధాంతాలను ముందుకు తీసుకు వెళ్లడానికి బీహార్, ఉత్తరప్రదేశ్ లలో ఆర్జెడి, లోక్ దళ్ మరియు సమాజ్ వాది పార్టీలు ఏర్పడి అధికారంను కైవసం చేసుకున్నాయి. ఇక్కడ తెలంగాణలో ఒక చాకలి ఐలమ్మ, పండుగ సాయన్న, సర్వాయి పాపన్న స్ఫూర్తిగా బిసిల పార్టీ రావాల్సి ఉంది. బిసి వాదం బలపడితే బిసి రాజకీయ పార్టీ కచ్చితంగా వస్తుంది. ఒక నిస్వార్థ, నిజాయితిగల యువ నాయకుడు జనాలను ఆకర్షించే కరిష్మా ఉన్న వ్యక్తి రావాలి. ప్రజలను తన చుట్టూ ర్యాలీ చేయించుకోవాలి. ఒక సమర్థ, చురుకైన నాయకత్వం నేడు అవసరముంది. ఉద్యమము విస్తృతమైతే ఆటోమేటిక్ గా ఆవిర్భవిస్తారు. ఇప్పుడు రాష్ట్రంలో జరగబోయే పంచాయతి ఎన్నికల్లో బిసిలు పాగా వెయ్యాలి. ఎంఎల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించు కోవాలి. భారత రాజముద్రలో నాలుగు సింహాలు ఉంటాయి. అవి ఓసి, బిసి, ఎస్సి, ఎస్టీ సింహాలు. ఇప్పుడు రాజ్యాధికారంలో ఓసీలు సెంటర్ గా, అటు ఇటు ఎస్సీ, ఎస్టీల సింహాలు కనిపిస్తున్నాయి. బిసి సింహము వెనుకకు నెట్టివేయబడినది. ఇప్పుడు రాజ్యాధికారము కొరకు అడ్డంకులను ఛేదించుకోని ముందు వరుసలోకి రావాల్సి ఉంది. ముందు వరసలో సెంటర్లో ఉన్న అల్పసంఖ్యాక ఆధిపత్య వర్గాన్ని వెనక్కి పంపాల్సి ఉంది. ఈ కనిపించని నాలుగో సింహం బిసి నిద్రలేచి విజృంభించాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు తెలంగాణలో బిసి వాదం చాప కింద నీరుల విస్తరిస్తుంది. ఇలాగే కొనసాగితే రాబోయే కొద్ది రోజులలో బిసి రాజ్యాధికారం వస్తుందని అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదనిపిస్తుంది జై బిసి..! జై పూలే..!!

# నేటి నుండి మున్సిపాలిటీలలో అధికారుల పాలన!



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబాద్: ప్రజా స్వేచ్ఛ**

తెలంగాణలోని 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్ల పదవీకాలం ముగిసింది. నేటి నుంచి ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్లాయి. ఆదివారం పదవీకాలం ముగియటం తో.. అర్ధరాత్రి నుంచి ప్రత్యేక పాలన మొదలైంది. తెలంగాణలో 2020 జనవరి 22న మున్సిపల్ ఎన్నికలు నిర్వహించారు. అదేనెల 27న ఆయా మున్సిపాలిటీలు, కార్పొరే షన్లలో కొత్త పాలకమండళ్లు ఏర్పాటయ్యాయి. ఆదివారం నాటికి ఐదేళ్లు పూర్తి కావటంతో.. ప్రత్యేక అధికారులను నియమిస్తూ రాష్ట్ర మున్సిపల్, పట్టణా భివృద్ధిశాఖ ముఖ్యకార్య దర్శి దానకిశోర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 28న కరీంనగర్ కార్పొరేషన్ పాలకవర్గం గడువు ముగియనుండగా.. దీనికి కూడా కూడా ప్రత్యేక అధికారిని నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులి చ్చారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC) ఎన్నికలు 2021 ఫిబ్రవరిలో జరగ్గా.. అదే నెలలో కొత్త పాలకవర్గం కొలువుతీరింది. GHMC తో పాటు వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లు, మరికొన్ని మున్సిపాలిటీలకు కూడా 2021లోనే ఎన్నికలు జరిగాయి. దీంతో ఆయా మున్సిపా లిటీలు, కార్పొరేషన్ల పదవీ కాలం మరో ఏడాదిపైగానే ఉంది. ఇక ఔటర్ రింగు రోడ్డు వరకు హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేయాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా.. నగర శివార్లలో ఉన్న 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే వీటి పరిధిలోని 51 గ్రామ పంచాయతీలను ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం చేశారు.

# ఇకనుండి సహజీవనానికి రిజిస్ట్రేషన్ తప్పనిసరి



**మహబూబాబాద్ జిల్లా ప్రజా స్వేచ్ఛ**

ఇకపై సహజీవనం చేయాలంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరి. అంతేకాక అన్ని మతాల పెళ్లిళ్లకు ఇప్పటినుంచి ఒకటే రూల్ వర్తించనుంది. ఈ రూల్ ఈరోజు నుంచి అమల్లోకి రానుంది. అవును వివాహం, విడాకులు, వారసత్వం వంటి విషయాల్లో అందరికీ ఒకేతరహా నిబంధనల కోసం ఉద్దేశించిన ఉమ్మడి పౌరస్మృతి (యు సి సి) జనవరి 27,సోమవారం నుండి ఉత్తరాఖండ్ లో అమల్లోకి రానుంది.గతేడాది ఫిబ్రవరిలో ఈ విధానాన్ని ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా నిలిచింది. ఈ బిల్లును తాము కూడా తీసుకొస్తామని రాజస్థాన్ ఇప్పటికే ప్రకటించింది.అయితే తాజాగా ఈ విషయాన్ని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ధ్రువీకరించా రు. దేశంలో యూసీసీని అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ అవతరించనుందని అన్నా రు. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు, విధానాల ను పూర్తి చేశామన్నారు. ఈ చట్టం అమలుపై సంబంధిత అధికారులకు శిక్షణ కూడా ఇచ్చామని తెలిపారు. మీడియాతో మాట్లాడిన ధామి.. యూసీసీ అమలు వలన అన్ని మతాలు, కులాలు ఒకేథాటిపైకి వస్తాయన్నా రు. ఎలాంటి వివక్ష ఉండదని వివరించారు. పౌరులందరికీ సమానమైన హక్కులు, బాధ్యతలు దక్కేలా చూస్తామని వెల్లడించారు.2022 అసెంబ్లీ ఎన్నికల్లో యూసీసీను అమలు చేస్తామని మాట ఇచ్చా మని.. ప్రధాని మోదీ నాయ కత్వంలో ఎన్నికల్లో గెలి చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం అనుగుణంగా యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఉత్తరాఖండ్ లో ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ యూసీసీ నే బీజేపీ ప్రధానాస్త్రంగా ఉంటోంది. ఎట్టకేలకు ఈ సారి అమలు చేసేందుకు మార్గం సుగమమైంది.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



**జఫర్గడ్ ప్రజా స్వేచ్ఛ**

యూ పి ఎస్ పెన్షన్ విధానానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం అమలు పరచబోతున్న యూ పి ఎస్ పెన్షన్ విధానాన్ని మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేయబోతున్న తరుణంలో సీపీఎస్ నుండి యూ పి ఎస్ పెన్షన్ విధానం కాకుండా నేరుగా పాత పెన్షన్ ఓపిఎస్ విధానాన్ని ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ అమలు పరచాలని డిమాండ్ చేస్తూ ఈ రోజున మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారు మెమోరండము అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కే సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి యు రామారావు,రాష్ట్ర బాధ్యులు బి. పెద్దిరెడ్డి, మండల కార్యదర్శి భాస్కర్, జడ్పీ ఎస్ ఎస్ జఫర్గడ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు .

# నేటి నుండి రైతు భరోసా డబ్బులు జమ





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబాద్:ప్రజా స్వేచ్ఛ**

రైతు భరోసా పథకం నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానుంది. అర్హులైన రైతులకు ఎకరాల ప్రకారం పెట్టుబడి సాయం ఇవ్వాళ నుంచి వారి వారి ఖాతాల్లో నేరుగా జమ కానుంది. ఆదివారం గణతంత్ర వేడుక ల సందర్భంగా రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి ప్రారంభించారు.కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందడం, గతంలో బ్యాంక్ ఖాతా నంబరు, ఐఎఫ్ఎస్?సీ కోడ్ తప్పుపడటం, ఖాతా నిర్వహణ లేకపోవడం వంటి సమస్యలతో వేలాది మందికి రైతుబంధు నిలిచిపోయేది. ఇప్పుడా సమస్యల్ని సరిచేసుకొని సంబంధిత పత్రాలను క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధి కారుల వద్ద సమర్పించేం దుకు ఈ నెలాఖరు వరకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఈ వివరాలను పరిశీలించి అర్హులకు పెట్టుబడి సాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ చిట్టా రెండు మూడు రోజుల్లో సిద్ధం : ఇటీవలే రాష్ట్రంలో గ్రామాల వారీగా చేపట్టిన సర్వేలో నంబర్ల వారీగా సాగుకు పనికిరాని భూములను గుర్తించారు.ఆ విస్తీర్ణం వివరాలను వ్యవసాయ శాఖ అధికా రులు పోర్టల్ నుంచి తీసివేస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రక్రియ కొనసాగుతుంది. తహసీల్దార్లు, సీసీఎల్ఏకు చెందిన జాబితాల్లోనూ ఈ వివరాలు పొందుపరుస్తు న్నారు.కేవలం సేద్యం చేయడం లేదని మాత్రమే జాబితాలో పేర్కొంటారు కానీ పట్టా భూముల వివరాల్లో ఎలాంటి తేడాలు ఉండవు. ఒకే సర్వే నంబరులో కొంత సాగుయోగ్యమైనది, మరికొంత సాగుకు యోగ్యం కాని భూమి ఉన్నప్పుడు ఆ వివరాలను తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికా రులు విభజిస్తున్నారు. ంండు, మూడు రోజుల్లో ఈ పని పూర్తి కానున్నట్లు వారు తెలిపారు.గత సీజన్ మాదిరిగానే సాయం విడుదల: ఈ సీజన్ నుంచి ఎకరాకు రూ.6 వేల చొప్పు న ఏడాదికి రూ.12 వేలు భరోసా కల్పిస్తున్నట్లు కొత్త ప్రభుత్వం ప్రకటించింది.గతంలో మాదిరిగానే తొలి రోజు ఎకరంలోపు, ఆ తర్వాత ఎంకరంన్నర, రెండెకరాలు ఇలా విడతల వారీగా 'ఈ కుబేర్' విధానం ద్వారా ఖాతాల్లో నగదు జమ అవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

# మూగజీవాలను సంపొద్దు

**-మూగజీవాలపై హత్యాకాండ కు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలి**

**-అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే కోతుల కళేబారాలు.**



**మహబూబాబాద్ జిల్లా ప్రజా స్వేచ్ఛ**

కురవి మండలంలోని బంచరాయితండ గ్రామ పంచాయతీ పరిధిలోని మున్నేరు వాగు సమీపంలో పదుల సంఖ్యలో 70 కోతుల (వానరాలు) కళే బారాలను శనివారం రాత్రి ఘటన స్థలానికి గ్రామస్తులతో కలిసి చేరుకుని పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర నాయకులు దేవేందర్ మాట్లాడుతూ బంచరాయితండ సమీపంలో మున్నేరు వాగు వద్ద దుర్వాసన రావడంతో రైతులు చూడగా సుమారు 50 నుంచి 80 దాకా కోతుల కళేబారాలు కుప్పగా పోసి ఉన్నాయి అని అన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు కోతులను చంపేసి ఇక్కడ పడేసినట్లు భావించారు. అటవీశాఖ అధికారులు పోలీసులు విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి మూగజీవులపై హత్యకాండ కొనసాగిస్తున్న వారిని గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కోతులు మిరప తోటలను మొక్కజొన్న పంటలను నాశనం చేసుకున్నాయని భావించి ఆ యొక్క మూగజీవులను చంపేయకండి. దయచేసి అటవీశాఖ అధికారులను సమర్పించి ఆ యొక్క మూగజలను పట్టించి అటవీశాఖ అధికారులను ఉప్పజెప్పే చర్యలు తీసుకోవాలి కానీ ఇలా మూగజీవులను చంపేసి హత్యకాండను చేయవద్దని సూచించారు. అటవీశాఖ అధికారులు మూగజీవాలకు పండ్లు పలహారాలు అందించాలని కోరారు. అంతేకాకుండా అటవీశాఖ అధికారులు అటవీలో పండ్ల మొక్కలు నాటితే మూగజీవాల కొంత తీవ్రత తగ్గే పరిస్థితి ఉందని అన్నారు. అటవీ శాఖ నిర్లక్ష్యం వల్లే అటవీలో జీవించే కోతులు గ్రామాలలో చొరబడే పరిస్థితి ఉందని దీన్ని దృష్టిలో తీసుకొని అటవీ శాఖ అధికారులు అటవీలో పండ్ల మొక్కను పెట్టాలని అప్పుడు మూగజీవాలకు అటవీలో ఆహారం అందినప్పుడు మూగజీవాలు గ్రామాలకు వచ్చే పరిస్థితి ఉండబోదని తెలిపారు. ఈ యొక్క విషయాన్ని తక్షణమే అటవీశాఖ అధికారులు స్పందించి అటవీలో పండ్ల మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మెరుగైన సమాజ చోదక శక్తులు అధికారులు

**-టీజీఓ వరంగల్ డైరీ ఆవిష్కరణలో కలెక్టర్ డా. సత్య శారదా**



**వరంగల్ ప్రజా స్వేచ్ఛ**

ప్రజల సమస్యల పట్ల సకాలంలో స్పందించి పరిష్కార మార్గాలను రూపొందించి ఆచరణలో అమలు చేయడంలో గెజిటెడ్ అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నారని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా అన్నారు.తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం వరంగల్ జిల్లా శాఖ డైరీని కలెక్టర్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు.జిల్లా అధ్యక్షుడు రామి రెడ్డి అధ్యక్ష్యతన జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా మాట్లాడారు. వరంగల్ జిల్లా ఇతిహాసిక ,సాంస్కృతిక రంగాలలో సారవంతమైందని ,ఈ నేలలో చలన శీలతను ఉందని,అది అధికారులను మరింత ఉత్కృష్టంగా పని చేయించడానికి ఉత్ప్రేరకంగా ఉంటుందని అన్నారు.ప్రజాపాలన నిబద్ధతతో అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తుందని,అందుకు తగిన పర్యవేక్షణ సి యం,కేబినెట్ పెద్దలు చేస్తున్నారని అన్నారు.వరంగల్ ను పారిశ్రామిక,,ఎయిర్ పోర్ట్ సౌకర్యాల ఏర్పాటులో,ఫ్లాగ్ షిప్ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వరంగల్ పరిపాలన స్ఫూర్తిదాయకంగా ఉందని ,దీనిలో అధికారుల అంకితభావం, అలుపులేని శ్రమ ఉందని అన్నారు. పనిలో దివ్యత్వం సంప్రదాయంతో మెరుగైన సమాజ నిర్మాణము జరుగుతుందని అన్నారు.దీనికి అధికారులే చోదక శక్తులు అని అన్నారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న టీజీఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నమనేని జగన్మోహన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో టీజీఓ మహత్తర పాత్ర పోషించిందని అన్నారు. టి జి ఓ సహాధ్యక్ష్యులు అనురాధ మాట్లాడుతూ 18 ఏండ్ల ప్రస్తావనలో టీజీఓ గెజిటెడ్ కేడర్ ఉద్యోగులకు ,సామాజిక భాద్యతతో సమాజానికి చేసిన సేవలను వివరించారు.వేడుకగా ,ఆలోచనాత్మకంగా ,ఉత్సహభరిత జరిగిన ఈ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, టీజీఓ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ,రచయిత అస్నాల శ్రీనివాస్,సాంస్కృతిక కార్యదర్శి కోలా రాజేష్ కుమార్ ,జిలా కార్యదర్శి ఫణి కుమార్,కోశాధికారి ఈగ వెంకట్,హన్మకొండ నేతలు మురళీధర్ రెడ్డి,ప్రవీణ్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు భాగ్యలక్ష్మి,రామ చందర్ రావు,సుధీర్ కుమార్ విజయనిర్మల,హేమలత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బిజినెస్

## స్టాక్ మార్కెట్లు డౌన్..!

## 824 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..!



భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. ప్రపంచ మార్కెట్‌లో ప్రతికూల ప్రభావంతో పాటు దేశీయ మార్కెట్ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ కొనసాగుతున్న నేపథ్యంలో మార్కెట్లు కుదేలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే 75,700.43 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇక చివరి వరకు మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 75,925.72 గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 75,267.59 పాయింట్లకు పడిపోయింది. చివరకు 824.29 పాయింట్ల నష్టంతో 75,366.17 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ నిఫ్టీ 263.05 పాయింట్లు పతనమై.. 22,829.15 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 541 షేర్లు మాత్రమే లాభపడ్డాయి.మరో 3,399 షేర్లు పతనం కాగా.. 115 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, విప్రో, హిందాల్కో ఇండస్ట్రీస్, శ్రీరామ్ ఫైనాన్స్ అత్యధికంగా నష్టపోయాయి. లాభపడిన వాటిలో ఐసీఐసీఐ బ్యాంక్, బ్రిటానియా ఇండస్ట్రీస్, ఎం అండ్ ఎం, హెచ్‌యూఎల్, ఎస్‌బీఐ ఉన్నాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2.7 శాతం పడిపోయింది. స్మాల్ క్యాప్ ఇండెక్స్ 3.5 శాతం పతనమైంది. మీడియా ఇండెక్స్ 4.7 శాతం, ఐటీ ఇండెక్స్ 3.4 శాతం, ఆయిల్, గ్యాస్, మెటల్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఫార్మా, ఎనర్జీ 2 శాతం చొప్పున తగ్గడంతో అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ట్రేడయ్యాయి. మార్కెట్ల పతనంతో సోమవారం నాటికి బీఎస్‌ఈలో లిస్ట్ అయిన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.9.43 లక్షల కోట్లు తగ్గి.. రూ.410.08 లక్షల కోట్లకు చేరుకుంది.

## యూజర్లకు గుడ్‌న్యూస్ చెప్పిన జియో.. 365 డేస్ వ్యాలిడిటీతో బెస్ట్ రీచార్జ్ ప్లాన్..!

దేశంలోనే అతిపెద్ద టెలికాం సంస్థ జియోతోపాటు ఇతర కంపెనీలను ట్రాయ్ కాలింగ్, ఎస్ఎంఎస్‌లతో కూడిన చౌక ప్లాన్ అందించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జియో కాలింగ్, ఎస్ఎంఎస్‌తో రెండు చౌక ప్లాన్‌లను ప్రవేశపెట్టింది. జియో తన వెబ్‌సైట్‌లో రెండు కొత్త వాయిస్ ఓన్లీ ప్లాన్‌లను జాబితా చేసింది. ఇందులో యూజర్లు 365 రోజుల వరకు దీర్ఘకాలిక వ్యాలిడిటీ చెల్లుబాటవుతుంది.

డేటాను ఎక్కువగా ఉపయోగించని వారికి ఈ ప్లాన్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. జియో ఈ ప్లాన్‌ను కాలింగ్, ఎస్ఎంఎస్ మాత్రమే ఉపయోగించి.. డేటా అవసరం లేని యూజర్ల కోసం పరిచయం చేసింది. జియో ఒకటి రూ.458 ప్లాన్‌లో 84 రోజుల వ్యాలిడిటీ రానుండగా.. రూ.1958 ప్లాన్‌లో 365 రోజుల వ్యాలిడిటీ ఉంటుంది. ఈ రెండు ప్లాన్లలో యూజర్లు చాలా ప్రయోజనాలుంటాయి.

### 84 రోజుల జియో ప్లాన్

జియో కొత్త రూ.458 ప్లాన్ 84 రోజుల చెల్లుబాటుతో



వస్తుంది. ఈ ప్లాన్‌లో యూజర్లు అపరిమిత కాలింగ్, వెయ్యి ఉచిత ఎస్ఎంఎస్‌లను పొందుతారు. దాంతో పాటు జియో సినిమా, జియో టీవీ వంటి యాప్‌లకు ఉచిత యాక్సెస్‌ను పొందుతారు. ఈ ప్లాన్ ప్రత్యేకంగా కాలింగ్, ఎస్ఎంఎస్‌లు ఎక్కువగా ఉపయోగించే వారిని ఉద్దేశించి మాత్రమే తీసుకువచ్చినట్లు జియో పేర్కొంది. ఈ ప్లాన్‌లో భారతదేశవ్యాప్తంగా ఏ నెట్‌వర్క్‌కైనా అపరిమత కాల్స్, ఉచిత నేషనల్ రోమింగ్ సౌకర్యం ఉంటుంది.

### జియో 365 రోజుల ప్లాన్

జియో కొత్త రూ.1958 ప్రీపెయిడ్ ప్లాన్ 365 రోజుల పాటు దీర్ఘకాలిక వ్యాలిటీతో వస్తుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు భారతదేశం అంతటా ఏ నెట్‌వర్క్‌లోనైనా అపరిమిత కాలింగ్ ప్రయోజనాలను పొందుతారు. 3600 ఉచిత ఎస్ఎంఎస్, ఉచిత నేషనల్ రోమింగ్ అందుబాటులో ఉంటుంది. ఈ ప్లాన్ జియో సినిమా, జియో టీవీ వంటి యాప్‌లకు ఉచిత యాక్సెస్‌ను పొందుతారు. తద్వారా వినియోగదారులు పూర్తి వినోదాన్ని ఆస్వాదించొచ్చు.

### జియో రెండు ప్లాన్‌లను తొలగించింది

ఇదిలా ఉండగా.. జియో ఇప్పుడు పాత రీఛార్జ్ ప్లాన్‌లను జాబితా నుంచి తొలగించింది. రూ.479, రూ.1899.. రూ.1899 ప్లాన్ 336 రోజుల చెల్లుబాటుతో 24 GB డేటాను అందించనుండగా.. రూ.479 ప్లాన్ 84 రోజుల చెల్లుబాటుతో 6జీబీ డేటాను ఈ ప్లాన్ అందించింది.

## ఏఐ పవర్డ్ ఫీచర్లతో లావా యువ స్మార్ట్.. రూ.6000లకే లభ్యం..!

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ లావా ఇంటర్నేషనల్ భారత్ మార్కెట్లో సోమవారం లావా యువ స్మార్ట్ ఫోన్ ఆవిష్కరించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మద్దతుతో 13-మెగా పిక్సెల్ డ్యుయల్ కెమెరా సెటప్‌తో వస్తున్నదీ స్మార్ట్ ఫోన్. రూ.10 వేల లోపు ధరకే అందుబాటులో ఉంటుంది. 60 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్‌తోపాటు 6.75 అంగుళాల స్క్రీన్‌తో వస్తుంది. లావా యువ స్మార్ట్ ఫోన్ ఇంట్రడ్యూసరీ ధర రూ.6000గా ప్రకటించింది లావా ఇంటర్నేషనల్.ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌ల్లోనూ లభిస్తుందీ లావా యువ స్మార్ట్ ఫోన్. గ్లాసీ బ్లూ, గ్లాసీ లావెండర్, గ్లాసీ వైట్ కలర్ ఆప్షన్లలో వస్తున్న ఈ ఫోన్‌పై ఏడాది వారంటీ, ఫ్రీ సర్వీస్ ఎట్ హోం అందిస్తుంది. యూనిసోక్




9863ఏ ఒక్టోకార్ ప్రాసెసర్, 3జీబీ ౦ 3జీబీ (వర్చువల్) ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ అందుబాటులో ఉంటుంది. మైక్రో ఎస్డీ కార్డ్ సాయంతో 512 జీబీ వరకూ స్టోరేజీ కెపాసిటీ పెంచుకోవచ్చు. ఆండ్రాయిడ్ 14 గో వర్షన్‌పై పని చేస్తుందీ ఫోన్.

## ముంబై జట్టుకు రోహిత్, యశస్వి, అయ్యర్ దూరం

ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ టోర్నీ రంజీ ట్రోఫీ 2024-25లో ముంబై ఆఖరి లీగ్ మ్యాచ్‌కు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్, మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ దూరం కానున్నారు. మేఘాలయతో గురువారం నుంచి ముంబై తమ ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. అయితే ఈ మ్యాచ్‌కు భారత స్టార్ ఆటగాళ్లు దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే శివమ్ దూబే.. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ నేపథ్యంలో ముంబై జట్టుకు దూరమైన సంగతి తెలిసిందే. నితీష్ కుమార్ రెడ్డి పక్కటెముకల గాయంతో సిరీస్ మొత్తానికి దూరమవ్వడంతో అతని స్థానంలో శివమ్ దూబేకు అవకాశం దక్కింది. ఇప్పటికే దూబే భారత జట్టుతో కలిసాడు. మరోవైపు బీసీసీఐ వార్షిక అవార్డ్‌ల కార్యక్రమం నేపథ్యంలోనే రోహిత్, యశస్వి, అయ్యర్‌లు ముంబై ఆఖరి లీగ్ రంజీ మ్యాచ్‌కు దూరంగా ఉంటారని తెలుస్తోంది. ఫిబ్రవరి 1న ముంబైలో ఈ కార్యక్రమం జరగనుంది. ఫిబ్రవరి




రెండో తేదీనే ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ క్యాంప్ నాగ్‌పూర్ వేదికగా ప్రారంభం కానుంది. ఈ క్రమంలోనే ముంబై ఆఖరి లీగ్ మ్యాచ్‌కు స్టార్ ఆటగాళ్లంతా దూరంగా ఉంటారని ఓ బీసీసీఐ అధికారి తెలిపాడు. ఫిబ్రవరి 6 నుంచి ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. 10 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత రంజీ మ్యాచ్ ఆడిన రోహిత్.. తీవ్రంగా నిరాశపరిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 3, రెండో ఇన్నింగ్స్‌లో 28 పరుగులే చేసి వెనుదిరిగాడు. అయ్యర్ 11, 17 పరుగులే చేయగా.. యశస్వి జైస్వాల్ కూడా దారుణంగా విఫలమయ్యాడు. దాంతో జమ్మూ కశ్మీర్ ముంబైపై ఘన విజయం సాధించింది. ప్రస్తుతం ముంబై 22 పాయింట్లతో ఉంది. మేఘాలయపై ఆ జట్టు గెలిస్తేనే నాకౌట్ అవకాశాలు సజీవంగా ఉంటాయి. ముంబై నాకౌట్ చేరాలంటే.. జమ్మూ కశ్మీర్ చేతిలో బరోడా ఓటమిపాలవ్వాలి. రోహిత్ శర్మ కారణంగా గత మ్యాచ్‌కు దూరంగా ఉన్న ఆయుష్ మాత్రమే, సుయాన్ష్ షెడ్గే జట్టులోకి రానున్నారు. ప్రస్తుతం ఈ ఇద్దరూ సూపర్ ఫామ్‌లో ఉన్నారు.

## పాక్ పై విండీస్ సంచలన విజయం

రెండో టెస్టులో 120 పరుగుల తేడాతో విజయం

35ఏళ్లలో తొలిసారి పాక్? గడ్డపై టెస్టు విజయం

పాకిస్థాన్ గడ్డపై వెస్టిండీస్ చారిత్రక విజయం సాధించింది. దాదాపు 35ఏళ్ల తర్వాత పాక్?ను వారి స్వదేశంలో టెస్టు మ్యాచ్?లో ఓడించింది. ?ముల్తాన్ వేదికగా పాకిస్థాన్?తో జరిగిన రెండో టెస్టులో వెస్టిండీస్ 120 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో విండీస్ గత 35ఏళ్లలో తొలిసారి పాక్? గడ్డపై టెస్టు విజయం రుచి చూసింది. దీనికంటే ముందు వెస్టిండీస్ 1990 నవంబర్‌లో ఫైసలాబాద్‌లో జరిగిన టెస్టులో పాకిస్థాన్‌పై నెగ్గింది. తర్వాత 1997, 2006లో పాక్ పర్యటనకు వెళ్లినా ఒక్క విజయం సాధించక్కుండానే సిరీస్ ముగించింది. మళ్లీ ఇన్నాళ్లకు పాక్ గడ్డపై గెలిచి సంచలనం సృష్టించింది. 254 పరుగుల లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ 76/4తో మూడో రోజైన సోమవారం ఆట ప్రారంభించింది. ఈ ఇన్నింగ్స్?లో పాక్ 133 పరుగులకే ఆలౌటైంది. ఓవర్?నైట్ స్కోర్?కు కేవలం 57 పరుగులే జోడించి,




చివరి 6 వికెట్లు కోల్పోయింది. బాబర్ అజామ్ (31 పరుగులు) టాప్ స్కోరర్. మహ్మద్ రిజ్వాన్ (25 పరుగులు), కమ్రాన్ గులాం (19 పరుగులు), సౌద్ షకీల్ (13 పరుగులు), సల్మాన్ ఆఘా (15 పరుగులు) పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో జోమెల్ వారికన్ 5, కెవిన్ సింక్లైర్ 3, గుడాకేష్ మోటీ 2 వికెట్లు దక్కించుకున్నారు. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ నెగ్గజం అద్భుతమే అని చెప్పాలి. ఎందుకంటే తొలి ఇన్నింగ్స్‌లో 38 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో టెయిలెండర్లు గుడాకేష్ మోటీ (55 పరుగులు), కెమర్ రోచ్ (25 పరుగులు), వారికన్ (36 పరుగులు) పోరాట చూపించి, జట్టును ఆదుకున్నారు. దీంతో ఆ జట్టు 163 పరుగులు చేసి మళ్లీ పోటీలో నిలిచింది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 244 పరుగులు చేసింది. మరోవైపు పాకిస్థాన్ వరుసగా రెండు ఇన్నింగ్స్?ల్లో 154, 133 పరుగులు చేసింది. కాగా, రెండు మ్యాచ్? సిరీస్?లో తొలి మ్యాచ్?లో పాక్ నెగ్గగా, రెండో టెస్టులో వెస్టిండీస్ విజయం సాధించింది. దీంతో సిరీస్ 1-1తో డ్రా గా ముగిసింది.

# స్పోర్ట్స్

## ఆర్‌సీబీ వల్లే డివిలియర్స్ ఐపీఎల్ టైటిల్ గెలవలేదు

### భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్




ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం, మిస్టర్ 360 ఏబీ డివిలియర్స్ సరైన ఫ్రాంచైజీకి ఆడలేదని భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ అన్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), ఢిల్లీ డేర్ డేవిల్స్‌ల కారణంగానే డివిలియర్స్ ఐపీఎల్ టైటిల్ అందుకోలేకపోయాడని అభిప్రాయపడ్డాడు. ఈ రెండు జట్లు డివిలియర్స్‌ను సరిగ్గా ఉపయోగించుకోలేదని చెప్పాడు. ఏబీ డివిలియర్స్‌కు భారత్‌లో విపరీతమైన క్రేజ్ ఉంది. భారత అభిమానులు ఆదరించే అతి తక్కువ విదేశీ ఆటగాళ్లలో డివిలియర్స్ ఒకడు. 360 ఆటతో అభిమానుల మనసులను గెలుచుకున్న డివిలియర్స్.. ఐపీఎల్‌లో ఎన్నో విన్యాసాలు చేశాడు. ఐపీఎల్ ఆరంభంలోనే ఢిల్లీ డేర్‌డేవిల్స్(ఢిల్లీ క్యాపిటల్స్)కు ప్రాతినిధ్యం వహించిన ఏబీ డివిలియర్స్.. ఆ తర్వాత ఆర్‌సీబీకి ఆడాడు. దాదాపు 11 ఏళ్ల పాటు ఆ జట్టులోనే కొనసాగి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఐపీఎల్‌లో 184 మ్యాచ్‌లు ఆడి 39.71 సగటు, 151.69 స్ట్రైక్‌రేట్‌తో 5,162 పరుగులు చేశాడు. ఇందులో 3 శతకాలతో పాటు 40 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కానీ ఐపీఎల్ టైటిల్ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. తాజాగా ఐపీఎల్ అధికారిక బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడిన సంజయ్ మంజ్రేకర్.. డివిలియర్స్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. డివియర్స్‌ను ఆర్‌సీబీ, ఢిల్లీ సరిగ్గా వాడుకోలేదని చెప్పాడు. 'మిస్టర్ 360గా ఏబీ డివిలియర్స్‌ను సూర్యకుమార్ యాదవ్ డామినేట్ చేశాడు. మ్యాచ్ విన్నింగ్ ఇంపాక్ట్ పరంగా ఏబీడీ కంటే సూర్యనే బాగా రాణించాడు. డివిలియర్స్ అద్భుతమైన ఆటగాడు. టెస్ట్‌ల్లో అతని యావరేజ్ 50. వన్డేల్లో 53గా ఉంది. కానీ టీ20 క్రికెట్‌లో మాత్రం అతని సగటు తక్కువగా ఉంది. ఎన్నో శక్తి సామర్థ్యాలు అతనికి ఉన్నాయి. కానీ ఐపీఎల్‌లో అందుకు తగ్గట్టుగా అతన్ని ఉపయోగించుకోలేదు. బ్యాటింగ్ ఆర్డర్‌లో ఇంకా ముందు ఆడించాల్సింది. డివిలియర్స్ సరైన జట్టుకు ఆడలేదు. ఇతర జట్లకు ఆడి ఉంటే ఏబీ డివిలియర్స్ గొప్ప తనాన్ని మనం చూసేవాళ్లం.'అని సంజయ్ మంజ్రేకర్ చెప్పుకొచ్చాడు.



### పెళ్లి తరువాత కూడా

## గ్లామర్‌తో రెచ్చగొడుతున్న శోభిత

అక్కినేని నాగచైతన్య సమంత డివోర్స్ తర్వాత, శోభితా దూళిపాళ్ల తెరపైకి వచ్చింది. వీరి విడాకుల అనంతరం ఈ బ్యూటీ పేరు సోషల్ మీడియాలో ఎప్పుడూ వైరల్ అవుతూనే వచ్చింది. చైతూ, శోభితా ప్రేమలో ఉన్నారంటూ అనేక వార్తలు వచ్చాయి.ఇక వీటన్నింటి మధ్య ఆ వార్తలనే నిజం చేస్తూ నాగచైతన్య, శోభితను రెండో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే అక్కినేని కోడలిగా మారిన తర్వాత శోభిత అందం విషయంలో చాలా కేర్ తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. అంతే కాకుండా తన గ్లామర్ ఫొటోలతో నెట్టింట్లో తెగ రచ్చ చేస్తోంది.దీంతో ఏంటీ శోభితా సమంతను బీట్ చేయాలని చూస్తుందా ఏంటీ... నాగచైతన్యకు భార్య అయిన తర్వాత గ్లామర్ తో అందాల ట్రీట్ ఇస్తుంది అంటున్నారు కొందరు.మరికొందరేమో, సమంత గ్లామర్ ఫొటోలు షేర్ చేస్తే తప్పు పట్టారు, మరి ఇప్పుడు శోభితా చేసేది కరెక్ట్‌నే అక్కినేని కోడలు అయిన తర్వాత హద్దులు దాటి మరి గ్లామర్ అరాచకం సృష్టిస్తుంది. ఇదేంటి అంటూ ప్రశ్నిస్తున్నారు.



## వారి ప్రవర్తన బాగాలేదు : మంచులక్ష్మి

టాలీవుడ్ ప్రముఖ నటి మంచు లక్ష్మి ఇండిగో విమానాయాన సంస్థ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇండిగో సిబ్బంది చాలా దురుసుగా ప్రవర్తించారని మండిపడింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వరుసగా పోస్టులు పెట్టిందామె. అంతేకాదు తన పోస్టులకు ఇండిగో సంస్థను కూడా ట్యాగ్ చేసింది.' నా లగేజ్ బ్యాగేజ్‌ను పక్కకు తోసేశారు. కనీసం నేను నా బ్యాగ్ ఓపెన్ చేసేందుకు కూడా పర్మిషన్ ఇవ్వలేదు. వాళ్లు చెప్పింది వినకపోతే నా బ్యాగును గోవాలోనే వదిలేస్తామన్నారు. ఇది చాలా దారుణం. ఇండిగో సిబ్బంది చాలా దురుసుగా ప్రవర్తించారు. ఇంకా పచ్చి నిజం మాట్లాడుకోవాలంటేవేధించారు. చివరకు నా లగేజీకి సెక్యూరిటీ ట్యాగ్ కూడా వేయలేదు. ఒకవేళ అందులో ఏదైనా వస్తువు మిస్ అయితే సంస్థ బాధ్యత తీసుకుంటుందా? ఇంత నిర్లక్ష్యంగా ఎయిర్‌లైన్స్‌ను ఎలా నడపగలుగుతున్నారు? అని వరుస ట్వీట్స్ చేసింది మంచు లక్ష్మి. అంతేకాదు తన బ్యాగుకు కనీసం లాక్ వేయలేదు, ట్యాగ్ కూడా వేయలేదని వీడియోలు సైతం అందులో షేర్ చేసింది. ప్రస్తుతం మంచు లక్ష్మి షేర్ చేసిన పోస్టులు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. మరి వీటిపై ఇండిగో విమానయాన సంస్థ ఎలా స్పందిస్తుందో చూడాలి.

## ట్రైలర్ రిలీజ్‌కు తండేల్ రెడీ




టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య – సాయిపల్లవి కాంబోలో వస్తోన్న రొమాంటిక్ డ్రామా ప్రాజెక్ట్ తండేల్. చందూ మొండేటి డైరెక్ట్ చేస్తోన్న ఈ మూవీ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక్కొక్క పాటలను విడుదల చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇక మూవీ లవర్స్, అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తండేల్ ట్రైలర్ అప్‌డేట్ అందించారు మేకర్స్. తండేల్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను వైజాగ్ శ్రీరామ పిక్చర్ ప్యాలెస్ (రామ టాకీస్ రోడ్) వద్ద నిర్వహించనున్నారు. జనవరి 28 సాయంత్రం 5 గంటల నుంచి ఈవెంట్ ఉండబోతుందని తెలియజేశారు మేకర్స్. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న తండేల్ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య–చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.


## అందంతో కట్టిపడేస్తున్న ఈషారెబ్బ

నెట్టింట్లో ఎప్పుడూ తన గ్లామర్ ఫొటోలతో రచ్చ చేసే ముద్దుగుమ్మల్లో ముందు వరసలో ఉంటుంది బ్యూటీ ఈషా రెబ్బ.ఈ బ్యూటీ అంతక ముందు తర్వాత అనే సినిమాతో తెలుగ చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టింది. అయితే ఈ బ్యూటీకి అవకాశాలు మాత్రం తక్కువే అని చెప్పాలి. అందం, అభినయం ఎంత ఉన్నా, అవకాశాల్లో మాత్రం చివరి ప్లేస్‌లో ఉంటుంది. ఈ అందాల తార. ఎప్పుడూ మంచి అవకాశాల కోసం పోరాటం చేస్తూనే ఉంటుంది. ఇక ఈ బ్యూటీ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన గ్లామర్‌తో కుర్రకారుకు పిచ్చెక్కిస్తుంటుంది. తాజాగా ఈముద్దుగుమ్మ ఇన్ స్టాగ్రామ్‌లో చీరకట్టులో ఉన్న ఫొటోలను షేర్ చేసింది. ఇందులో ఈషా స్లీవ్ లెస్ జాకెట్ ధరించి, చీరలో చాలా అందంగా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి.



### హరిహరివీరమల్లులో బాబీ

## బాబీ డియోల్ ఫస్ట్‌లుక్ రిలీజ్





నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు. పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా రెండు పార్ట్‌లుగా రాబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఫస్ట్ పార్ట్ శరవేగంగా షూటింగ్ కంప్లీట్ చేసుకుంటుంది. మరోవైపు ఈ సినిమాను 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. ఇక విడుదల తేదీ దగ్గర పడడంతో ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు మేకర్స్. ఇప్పటికే మూవీ నుంచి పవన్ కళ్యాణ్ పాడిన ఫస్ట్ సింగిల్ 'మాట వినాలి' అనే పాటను వదిలిన చిత్రబృందం తాజాగా విలన్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమాలో విలన్ పాత్రలో నటిస్తున్న బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ బర్త్‌డే నేడు. ఈ సందర్భంగా మూవీ నుంచి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. బాబీ ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492